Digitized in 2006
by
Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.
(http://www.thrinaina.com)

From the original owned by
Sundarayya Vignana Kendram
and its partner Institutions

as part of the
British Library Endangered Archives Programme
supported by the
Lisbet Rausing Charitable Fund

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

Sundarayya Vignana Kendram,
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

రామానుజరావు, సోమరాజు

సుగ్రీవపట్టాభిషేకము

బెజవాడ, 1926.

Record no. 163

Rāmānujarāvu, Sōmarāju.

Sugrīvapaṭṭābhiṣēkamu

Bejavāḍa, 1926.

Record no. 163

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

రామానుజరావు, సోమరాజు.

సుగ్రీవపట్టాభిషేకము / సోమరాజు రామానుజరావు.- 1. కూర్పు.- బెజవాడ : కందుల గోవిందం, 1926.

90 p. ;20 cm.

Record no. 163

Rāmānujarāvu, Sōmarāju.

Sugrīvapaṭṭābhiṣēkamu / Sōmarāju Rāmānujarāvu.- 1.kūrpu.- Bejavāḍa : Kandula Gōvindaṃ, 1926.

90 p. ;20 cm.

Record no. 163

35 mm microfilm
Image placement: IA (IIA) IB IIB Date filming began:

సారస్వత నికేతనం, వేటపాలెం.

పుస్తకము పేరు : సుగ్రీవ పట్టాభిషేకమ్

గ్రంధకర్త పేరు : సాళి. రామానుజరావు

అనువాదకుడు :

గ్రంథ సంఖ్య : 1750 వర్గ సంఖ్య : 211

7/29

తె పొ. 211
రా. సా - సు

1750

1750

1750

1750
1750

1750

సుగ్రీవపట్టాభిషేకము

5 అంకముల నాటకము.

గ్రంథకర్త:

సోమరాజు రామానుజరావు గారు.

ప్రకటనకర్త:

కందుల గోవిందం

జనరల్ బుక్కుడిపో,

బెజవాడ

సారస్వతనికేతనము, వేటపాలెము.

పుస్తకము నంబరు

తరగతి నంబరు

ఇంటికియ్యబడును

ఇంటికియ్యబడదు.

ముద్రాక్షరశాలలో

ము.

[వెల 1-0-0.

—♦ నవలలు ♦—		—♦ నవలలు ♦—	
ఘోరప్రతిక్రియ	రు. 1-8	నందచరిత్ర	రు 0-4
కుసుమ	1-4	వినోదములు	0-8
మనోహారిణి	1-8	డిటో రెండవభాగము	0-8
పచ్చపుదొంగ	1-0	గణపతి 1 భాగం	0-12
చంద్రగుప్త	0-8	డిటో రెండవభాగము	0-12
మానసింగు	1. 0	రఘుకులచరిత్ర	0-10
కాళిక	1-0	సిద్ధార్థచరిత్ర	0-12
ప్రచండభైరవి	0-12	రాజరత్నము	0-12
వనదుర్గము	1-0	అళహాసింగరి	0-8
కాళిదాసుచరిత్ర	1-0	హమీర్ సింగ్	0-12
ఆత్మసామ్రాజ్యము	1-0	—వైద్యగ్రంథములు—	
కలికాలచర్య	0-6	యూనానివైద్యం	0-12
లోకాభిరామాయణం	0-6	ధన్వంతరీవిజయం	0-10
కేసరీవిలాసము	1-0	నేత్రదర్పణం	0-8
చిత్రలేఖ	0-10	వ్రణచికిత్స	0-8
ప్రసన్నముఖ	1-0	దంతశోధని	0-6
ప్రహసనములు	0-8	రసయోగరత్నాకరం	1-0
భారతాభ్యుదయం	0-12	సహదేవపశుచికిత్స	0-6
కర్పూరమంజరి	1-0	రసప్రదీపిక	0-12
సౌందర్యతిలక	1-0	అనుపానమంజరి	0-8
అహల్యాబాయి	0 12	సద్వైద్యజీవనం	0-8
రామచంద్రవిజయం	0-12	సుఖరోగచికిత్సారత్నాకరం	0-12
హేమలత	0-12	శతలేహపాకప్రకాశిక	0-8
కృష్ణవేణి	0-6	పానీయకల్పవల్లి	0-4
మణిమంజరి	0-6	ఆయుర్వేదసారసంగ్రహం	0-12

వలయువారు :—జనరల్ బుక్కుడిపో,
బెజవాడ, కృష్ణజిల్లా.

శ్రీ

సుగ్రీవపట్టాభిషేకము

1750

ఇది
స్వరాజ్యరథాదిబహుగ్రంథకర్తయగు

సోమరాజు రామానుజరావుగారిచే

రచియింపఁబడినది.

ప్రకటనకర్త
కందుల గోవిందము,
జనరల్ బుక్కుడిపో, బెజవాడ.

Acc. No.

మొదటికూర్పు 1000.

"స్కేప్ అండ్ కో" ముద్రాక్షరశాలలో,
కే. సుబ్బారాయుడు బ్రదర్సు వారిచే
ముద్రితము.

1923.

కాపీరైటురిజిష్టర్డు]

[వెల 1—0—0

ఈ నాటకమునందు వచ్చు పాత్రలు

1. రాముడు—రామాయణకథానాయకుడు.
2. లక్ష్మణుడు—రామానుజుడు
3. రావణుడు—దానవచక్రవర్తి
4. విభీషణుడు—రావణభ్రాత
5. ఇంద్రజిత్తు—రావణాగ్రసుతుడు
6. ప్రహస్తుడు—రావణమంత్రి
7. ద్విజిహ్వుడు—రావణుని ఆస్థానకవి.
8. మారీచుడు—రావణుని మామ.
9. ఖరుడు— } రావణుని తమ్ములు
10. దూషణుడు— } రావణుని తమ్ములు
11. హనుమంతుడు—సుగ్రీవమంత్రి
12. వాలి—వానరరాజు
13. సుగ్రీవుడు—వాలితమ్ముడు
14. అంగదుడు—వాలికుమారుడు.
15. జాంబవంతుడు—కోతులతాతగారు
16. మాయరావణుడు—రావణుని మాయారూపము
17. జటాయువు—ఒక పక్షి రాజు.
18. శ్రీమహావిష్ణువు—భగవంతుడు

స్త్రీలు

1. సీత—రాముని సతి (కథానాయిక)
2. శూర్పనఖ—రావణసోదరి
3. తార—వాలిభార్య
4. రుమ—సుగ్రీవుని భార్య
5. భూదేవి—పంచభూతములందొకదేవత



శ్రీ

సుగ్రీవపట్టాభిషేకము.

(నారదుండిద్దఱు గంధర్వస్త్రీలతో పాడుచు ప్రవేశించును.

[అనుబంధము. 1]

నార—ఓహో! కన్నులపండువయ్యె; భూలోకమున నీసభ స్వర్గమో—వైకుంఠమోయనం దోంచుచున్నదే?

1. స్త్రీ—నారదా! ఎక్కడియానందము. ఎక్కడికన్నుల పండువ? ఎక్కడిస్వర్గము? ఎక్కడివైకుంఠము.

2. స్త్రీ—చెలీ! అటులందువేమి?

1. స్త్రీ—మానవజీవితములకు స్వర్గసుఖమెక్కడిది? అన్నదమ్ములదాయభాగములే తెగక కుత్తుకలు తెగుటలేదా?

2. స్త్రీ—సఖి! అదేమిమాట? అన్నదమ్ములదాయభాగములను న్యాయవిచారణదక్షులెవ్వరైన దీర్చి యానందముం గూర్పంగూడదందువా?

1. స్త్రీ—ఆ! చూచుచుండుటలేదా! ఇద్దఱకు కలహమెప్పుడు వచ్చునాయని యాలోచించుచు తామాక్రమించి పాలించు రాజాధములను మనకన్నులతోం జూచుటలేదా?

2. స్త్రీ—అట్టిపాపాత్ముల పరిపాలనాధికారము క్షణములో పటాపంచలగుఁగాక!

నార—తథాస్తు-తథాస్తు-సుందరులారా! మీపలుకులు నిశ్చయములే కాని యన్నదమ్ముల విరోధములలో న్యాయపరిపాలనము చేసినరాజులుసయితము లేకపోలేదు. తొల్లి శ్రీరామచంద్రపరబ్రహ్మమూర్తి యట్లుగావించినాఁడు. ఆదివ్యచరిత్రమును మీకిప్పుడే చూపెదను. రమ్ము. జయ్ శ్రీరామచంద్రపరబ్రహ్మమూర్తికి జయ్.

(అనుబంధము. 2)

(అందఱు ప్రస్థానము.)

శ్రీ

సుగ్రీవపట్టాభిషేకము.

ప్రథమాంకము.

దృశ్యము ౧—పర్ణశాల.

(సీతారామ లక్ష్మణులు మునివేషములతో ప్రవేశించి.)

రాము—తమ్ముఁడా! లక్ష్మణా! పూజ్యుఁడగు భరతునకు పాదుకలిచ్చి చిత్రకూటపర్వతమును వదలివచ్చి యిప్పటికిదాదాపుగ పదుమూఁడేండ్లయినను, పితృమరణదుఃఖమునకన్న భ్రాతృవియోగము నుల్లమున తల్లడిల్లఁజేయ కన్నీటితో నాపాదములనే పట్టుకొని వదలకుండినభరతుని దివ్యమూర్తి నాకన్నులకిప్పటికినిఁ గట్టినట్లే కనుపడుచుండునుసుమా! ఆనాఁడాతఁడు నాసన్నిధికి రాఁబోవుచుండ, శత్రుండని నీవు చాపమెత్తితివిగాదా?......... ఆహా! భరతుని భ్రాతృభక్తి!

గీ. నేనులేని యయోధ్యను నిష్ఫలముగ
నెంచి నాపాదుకలఁగ్రహియించి నంది
గ్రామమున వసియించి సౌఖ్యంబువిడచి
భవ్యతారకమంత్రనం భరితుఁడయ్యె.

లక్ష్మ—భరతునియెడల నేనొనరించిన యవజ్ఞత నన్నగారు మన్నింపవలెను.

రాము—దానిని పోనిమ్ము. తమ్ముఁడా! రాజ్యవియోగమునాఁ డూరును నాడును, దుఃఖరవములతో మాఱుమ్రోగిపోయెను. కాననవాసము కష్టభరితమని తలపోసితిమి. కాని, యిప్పటికి పదుమూఁడేండ్ల వనవాసమున మనమేకష్టముల ననుభవించితిమి! చూఁడు.

(అనుబంధము. 3)

సీ. దివ్యహర్మ్యంబులఁ దెగడి యీతాకుల
పరపునఁ జల్లనౌ పర్ణశాల
సదమలంబై జల జలఁ బారుచునుఁగడు
ప్రియమూరు గోదావరీహ్రదంబు
దారికిర్వంకలం దముగ నీడనొసంగి
హాయినొసంగెడు నరఁటిచెట్లు
చెంగుచెంగున దాట్లచే కనుమూయునం
తనెయదృశ్యములౌ హరిణచయంబు
తరులనీడల మెల్లఁగా బురులువిప్పి
మధురముగఁ బాడియాడునెమిళ్లగుంపు
సకలహృదయమోదంబు లొసంగుచుండ
తమ్ముఁడా! రాజ్యమింత మోదంబునిడునె?

సీత—నాథా! వనవాసము మొదలిప్పటికి మనలనుఁ దల్లిదండ్రులఁగాఁ జూచుచు, నిద్రాహారములను సయితము పరిత్యజించి మనల నిద్దఱను రెండుకన్నులవలె చూచుకొనుచు, తానే రక్షై కాచు సౌమిత్రి దగ్గఱలేనప్పుడుగదా ! మనసౌఖ్యములు తెలియవచ్చుట.

రాము—జానకీ! సౌమిత్రి మనకొనరించిన సేవ నెఱుంగక యిట్లన్నవాఁడను గాను. అతని ఋణమును మనము తీర్చుకొనలేమని వేరవ

ఁనేల? ఇట్టితమ్ముఁడు లేనిచో మనమీవనమున నేమియుందుమో

లక్ష్మ—మహాప్రభూ! లేనిచో యని చెప్పనేల? ఈదాసుఁడు మ్మలను వదలి యెందుచనువాఁడు?

రాము—తమ్ముఁడా! అదేమిమాట! సదా వక్రస్వభావముగల కాలము మనకు చెప్పి కార్యములొనరించునా?

గీ. నేను నిను వీడవచ్చును నీవు నన్ను
వీడవచ్చు జానకియు నన్వీడవచ్చు,
విపినమున జానకిని నీవు వీడ వచ్చు
కరమగు వియోగదుఃఖము గ్గలుగవచ్చు.

(తెరలో) ఆలాగుననే-ఆలాగుననే.

లక్ష్మ—(చెవులుమూసికొని) హరిహరీ! హరిహరీ! రామచ[illegible]ద్రప్రభూ! ఎన్నఁడు లేని మీనోట నీయశ్లీలమేమి? ఈ[illegible]పశ్రుతు లే[illegible] ఈయశుభముచే నాగుండెలు తల్లడిల్లుచున్నవి.

రాము—వెఱ్ఱివాఁడా! ఈయపశ్రుతికి భయ[illegible]ల? అటుచూఁ ......ఎవ్వరోయొక వికృతాంగన "పర్ణశాలయెదు[illegible]" [illegible] మునిబాలుఁడు "ఆలాగుననే-ఆలాగుననే" యని త్రోవచూపుచు[illegible] అంతకన్న భయకారణమేమియును లేదు.

సీత—అమ్మయ్యో! నాథా! ఈవనిత యింతభయంకరముగ నున్నదేమి? (కౌఁగిలించుకొనును.)

లక్ష్మ—అమ్మా! భీతిల్లకుము. అన్నయ్యా! ఇది రాక్షసాంగన. దీనినివధించెదను. ఇదిగో! ధనుస్సు ఇదిగో! బాణము చూఁడుము. (విల్లెక్కుపెట్టును.)

రాము—సోదరా! అది యెవ్వతెయైన మనకేమి? రాక్షసాంగన

యె కానిమ్ము; మనకుపకారము చేయునివారిని నిష్కారణముగ చంపఁదలంచుట పాపము కాదా! తండ్రీ! శాంతింపుము.

లక్ష్మ—అన్నయ్యా! మీరు క్షమింపకున్న నీవన మిదివఱ నిష్కంటకముగ నుండును.

(శూర్పనఖ ప్రవేశించును.)

(అనుబంధము. 4)

శూర్ప—ఎవరువారు? ఎవరువారు? నన్నుచంపెదనని బెదరించువారెవ్వరు? జగన్మోహనాంగులసి నాకన్నులట్టెలాగికొని వచ్చుటచేత నొక్కకౌఁగిలి కాశించివచ్చితినిగాని కరవాలమున కాశించి కాలేదే? ఎవరువారు? నన్నుచంపఁదలచినవారెవ్వరు? సౌందర్యవతినగు నన్ను శ్మశానమునకంపనెంచినకఠినహృదయు లెవ్వరు?

లక్ష్మ—అన్నయ్యా! ఆదానవి యట్టహాసముచేయుచు నీవంక కే వచ్చుచున్నది. ఒకవేళ నది వదినగారి కేదేనియపకారముచేయునేమో శరచాపములు బూని, సిద్ధముగనుండనా?

రాము—తమ్ముఁడా! తొందరపడకు. శృంగారమును వర్షింపఁదలఁచిన సుదతియెదుట చురియలాగి ఝళిపించుట భావ్యము కాదు.

సీత—(నవ్వి) నాథా! ఏమిది? ఇన్నినాళ్లకు పరస్త్రీశృంగారచర్యలపై భ్రాంతిమరలినది?

రాము—ప్రేయసీ! ఈవనితచర్యలు విపరీతములుగానున్న వి. పాపము. మనోజనితమగు మమకారమేకాని, కపటమింతైనలేక ప్రకాశించుచున్నది. ఈమెతోఁ గొంతతడవు వినోదింతుముగాక!

సీత—నాథా! దుష్టులతోడి వినోదమును దుష్ఫలితమునే యొసంగుట గలదు.

రాము—జానకీ! ఇంతలో నేమి మున్గును?

శూర్ప—నన్నుచంపువారెవ్వరు? చెప్పరేమి? చెప్పరేమి?

(దగ్గఱకువచ్చును.)

లక్ష్మ—ఓదుష్టదానవీ! పూజ్యులగువారి సమీపమునకు వచ్చెదవేమి? దూరముగ నుండుము.

శూర్ప—నీవెవ్వఁడవు? నిన్నుఁజూచిన నాకోడలు మండుకొని పోవుచున్నది. తరుణవయస్కనగు నాపై ధనుర్బాణముల నెత్తెదవేమి? మిసమిసలాడు సొగసుఁగల నాపై రోసరోస లాడెదవేమి? ఇంతకును యీతఁడెవఁడు? నీవెవఁడవు? అందము నాకారములేక నాసౌందర్యమూర్తిసతుకుకొని కూర్చుండిన యీనిర్భాగ్యురాలెవ్వతె?

లక్ష్మ—పాపాత్మురాలా! పూజ్యులనిట్లు దూషించిన నీనాలుక కోయవలసినదే?

(అనుబంధము. 5)

శూర్ప—నాలుకకోసెదవా! అయ్యయ్యో! ముక్కుచెవులను ముద్దుపెట్టుకొనఁదగిన సరసుఁడవు. నాలుకకోయుదునని బయలుదేరుటేమి బాగున్నది?

లక్ష్మ—అట్లయిన ముక్కుచెవులతోడ నాకత్తిచే సరసమాడించెదనులే.

శూర్ప—సరసమాడువఱకు వచ్చినదిగదా గ్రంథము? ఇఁకనేమి? మనోహరా! మీరెవ్వరో చెప్పరా?

లక్ష్మ—ఛీ! ఛీ! నీకు మనోహరుఁడెవ్వఁడు? ఇచ్చటనుండి, కదలెదవా లేదా?

రామ—తమ్ముఁడా! కదలకున్న నేమి? చార్వాకముఖము నుండి బ్రహ్మోపదేశమువలె, కుక్కనుండి విశ్వాసగుణమువలె నీదానవినోటినుండి నిష్కపటవాక్యములు వెలువడుచుండఁగా విని, యానందింపఁజాలక, నాగ్రహించెదవేమి? మనచరిత్రము దీనికి వచింపుము. తప్పులేదు.

లక్ష్మ—మహాప్రభూ! వనవాసమొనరించుచు, ప్రచ్ఛన్నజీవనమునం దున్న మనవృత్తాంత మీయవకతవకదాని నోటవేయుటేల?

రాము—నాయనా! ప్రచ్ఛన్నమేమి? బహిరంగమేమి? మానవుఁడెవ్వరియెదుట తన జీవచరిత్రమును దాచుకొనఁగలఁడు? పృథ్వియు, నాకాశమును, సూర్యచంద్రులును, రాత్రింబవళ్ళును, పంచభూతములును, వేనోళ్ల—నీవిచిత్రప్రపంచ చరిత్రమును ఘోషించుచుండ, నొకరియెడ ప్రచ్ఛన్నమేమి? వేరొకరియెడ బహిరంగమేమి? అదిగాక, తమ్ముఁడా!

ఉ. ఎందఱు రాజులీధరణి నేలఁగ లేదు. గతాసులౌచు తా
మెందఱు మ్రింద లేదు; భువి నేలఁగదగ్గ ముహూర్తమందె యా
నందముతోడ ఘోరవిపినావళిఁ జేరినవారి, సత్కథా
బృందము లెందపూర్వ శ్రవణేచ్ఛ నొసంగవె? జీవకోటికిన్

అదిగాక, తమ్ముఁడా! సత్కవీశ్వరులు రచించుగ్రంథరాజములయందు నయితము కష్టము లనుభవించినవారి యితివృత్తములు కాదే వర్ణింపఁబడినవి. కష్టాంతమున, సుఖాంతమగు, గ్రంథపరిసమాప్తియే కదా పఠకున కానందజనకము!

లక్ష్మ—అన్నగారియాజ్ఞ ననుసరింతును.—ఓదానవీ!

సీ. బహుసహస్రాసుర భంజనుండౌ పంక్తి
రథభూమిపాలుని ప్రథమసుతుఁడు
మునియజ్ఞహరణ స మ్మోదినియౌ తాట
కిని గూల్చినట్టి స త్కీర్తియుతుఁడు
పవనవేగముతోడ బాణవేగముఁజేర్చి,
మారీచు నెగచిన మహితబలుఁడు,
శాపంబు చాపంబు సమముగా నెత్తిన
భార్గవు నణచిన దుర్గముండు

తండ్రిమాటను, తాపసో త్తములకిడిన
యభయదానంబుఁ బాలింప నడవి జేరి
నట్టి దుర్దమశూరమ హాభుజుండు
సబలసాంద్రుండు; శ్రీరామ చంద్రుఁడితఁడు.

శూర్ప— మాచకమ్మకైన మమతగలిగించుమనోహరమూర్తిని, భయంకరముగవర్ణించిన నీతెలివి తెల్లవాఱివట్లేయున్నది. సరి! ఈతఁడు రామచంద్రుఁడని తెలిసినది. సంతోషమైనది. కాని, యప్పడమువలె మొగము, కోతిపిట్టమామిడిపండ్లవలె బుగ్గలు, చేగోడీలవలె చెవులుఁ గలిగి ప్రత్తిగింజలవలె గుడ్లుతిమిచూచు నీకాంత యెవ్వతె? దీనిని దగ్గఱఁ జేర్చుకొని కూర్చుండుటచేతనే యీయనరసికత వెల్లడియైనది, ఔనౌను—అందుచేతనే, నీవీనిర్భాగ్యుని రసికత వర్ణింపక, రౌద్రరసముతో సరిపెట్టితివి.

లక్ష్మ—ఓపాపినీ! నీయందివ్వాని ప్రయోగింపఁదగినది, శృంగారరసముగాక రౌద్రరసము. కావున నట్లు చెప్పితిని. అందుసైతము నీవేడ్చిపోవుదువనియే "రామచంద్రు"ఁడని రవంతశృంగారము మేళవించితిని.

శూర్ప—ఆమాటనుఁ బట్టుకొనియే యింతగాఁ బ్రాకులాడుచున్నాను. కాని, నీవెవ్వఁడవు? నీకును, వీరికిని నెట్టిసంబంధము? వరుసయైనచో, నాతఁడిష్టపడకున్న నీవైన ననుకూలింతువేమోయని యాశపడుచున్నాను.

లక్ష్మ—(తన)అకాలపుపైత్యపుముండ; ఇఁక నాపైఁబడునేమో,

రాము—ఓదానవీ!

గీ. ఇతఁడు కనురెప్పవోలె, ను మ్మింతకాల
మడవిలోఁ బరిరక్షించి నట్టివాఁడు

ముద్దుతమ్ముఁడు; నాకుడి భుజము; పేరు
లక్ష్మణుఁడు శూరలక్షణ లక్షితుండు.

ఈ సతీమణి సీతయనునామధేయముఁ గలది. మిథిలాపురాధినాథుఁడగు జనకునికుమార్తె; భూపుత్రిక.

శూర్ప—బలగముగలవారు కనుక, బహుచమత్కారముగ నెవరిపేరువారినోటరాకుండ క్రిమ్ముకొనిరి. ఇఁక నాపేరును నాయవయవములే చెప్పును. మీ తెలివితేటలు చూతము; నాగోళ్లను నాపేరడుగుఁడు;

లక్ష్మ—ఓహో! శూర్పనఖవా?

శూర్ప—నాకు "చుప్పనాతి" యని, నామగఁడుపెట్టినముద్దుపేరొకటియున్నది. కాని, రామచంద్రా! కోయకొండవాండ్రు వెంకి-ఎల్లి-పుల్లి-మల్లి యను పేర్లవలె సీత-పీత-యని పేరుపెట్టుకొని, నామోచేతితో నొకకొలతకైనరాని యీమానవి, నీశృంగారచేష్టలకేమి తగినది? ఆకుదియన్నదిట్లుండవలసినదా? నావంటిసుందరి నీకు భార్యగా నిదివఱకు లభింపలేదుగాని, యిప్పుడు లభించినపుడైన, ననుభవింపలేవా మనోహరా!

సీత—(తనలో) ఆహా! ఏకపత్నీవ్రతస్థుఁడగు ప్రాణేశ్వరునకు ద్వితీయకళత్రదర్శనమును నాకు సపత్నీదర్శనమును, నెన్నినాళ్లకైనది!

రాము—శూర్పనఖా!

గీ. అగ్నిసాక్షిగఁబరిణయ మాడినట్టి
కాంత సుగుణమే కాని, యా కారచింత
తోడఁ బనియేమినాకు? నీ తోయజాక్షి
యొట్టిదైనను, నాజీవ మీనెలఁతయె.

సీత—(తనలో) సదా హృదయేశ్వరుని దయకు పాత్రురాలను.

శూర్ప—దేవా! ఏమిరసికుఁడవోయి రామచంద్రా! మొక్కజొన్నపీచువలె బలిసినగొఱ్ఱెబొచ్చువలె నుండవలసిన వెండ్రుకల యందమీవిధముగ, కోడియీకలవలె మెత్తగాబొగ్గులయినను, సౌందర్యమని భ్రమయేనా? పర్వతగుహలవలె బుస్సున గాలి పీల్చుకొనఁదగిన ముక్కురంధ్రములు మూసికొనిపోయికనుపడకుండ, గాడి దగత్తరయయినను, మనోహరము లనుమాటయేనా? అడ్డముగా పొట్టిగా లావుగా నేపుగాయూరిన పెండలపుదుంపవలె నుండవలసిన ముక్కు సన్నగా, పొడుగుగా, నుండు టందమనియే మెచ్చుకొనుచున్నావా? ఒక్కటేలావున, పట్టెడుపట్టెడుండవలసిన పెదవుల యందమంతయు పాడై మధ్యను రెండువంకలుగ చీలి యటుకొంత యిటుకొంతయై సన్నఁగా నెఱ్ఱఁగా నందవికారముగనున్నను, ఆపెదవులను జూచియే మురిసి ముచ్చటపడుచుంటివా? అట్టె మోహమున మగవాఁడొడలెఱుంగకుండ పట్టి కౌఁగిలింపఁగా చేతులుచుట్టిరాగా పైన బారెడుమిగులవలసిన యానడుమున్నదో లేదో యను సందేహము గలిగినప్పుడిఁక నందమేమి? అధ్వానము. ఇఁక శరీరపురంగా? చక్కఁగా నూనెవలె, నిగనిగలాడుచు, కాటుకవలెనుండవలసినశరీరము పసుపెక్కువైన పారాణివలెనుండఁగా మురిసిముక్కలగుచుంటివా?

లక్ష్మ—అట్టెవాగకు మూతిపైఁ గొట్టెదను.

శూర్ప—మూతిపైఁ గొట్టుట సరసమునకు లక్షణమే కాని, "వాగవల" దనుటయే, నాకర్థముగానిమాట. ఔను. కురూపియో సురూపియో యొక భార్యయున్నవానితో నాకేమిమాటలు? నీతోడనే మాటాడుదును.

లక్ష్మ—(అప) అన్నయ్యా! ఎంతసేపీదాన విట్లుప్రేలుట!

రాము—(అప) నాయనా! ఇందు ప్రేలాపనమేమున్నది? రాక్షసమతముగదా!

శూర్ప—అదిగో! లక్ష్మణుఁడేదియో రాముని చెవి కొఱుకుచున్నాఁడు. లక్ష్మణా! ఆ సరసము నాతో నేడువరాదా! నాచెవియే కొఱుకరావా!

లక్ష్మ—చెవికర్మమేమి? రెండు చెవులు, నొకముక్కు కొఱుకవలయునని తలఁచుచున్నాను

శూర్ప—ఆహాహా! కమ్మగా సరసముగా నట్లుకొఱికిన నీమన్మథుని కఱకువ్రేటుల బాధ కొంచెముపశమిల్లునుగదా! లక్ష్మణా! నీవిష్టపడుచునేయున్నావుగాని, నీయందమేమియు నామనస్సున కెక్కలేదు. రామచంద్రా! అల్లనేరేడుపండువంటి నీరూపము కొంతవఱకు నాకు నచ్చినది. నీవుపూర్తిగా నిరాశఁ జూపినప్పుడుగదా, యెఱ్ఱగనున్న యీవికారాకారునిఁ గట్టుకొనవలయు. ఏదోయొకటి శీఘ్రముగఁ దెగవేయవేమి?

లక్ష్మ—చెప్పలేదా? ఒకటిగాదు మూఁడు. రెండు చెవులు, ఒకముక్కు.

రాము—శూర్పనఖా!

(అనుబంధము 6)

గీ. వసుధలో మానవులకు వైవాహసరణి
కొలఁదియెఱుఁగని కామేచ్ఛ కొఱకుఁగాదు;
జనుని బ్రతుకున కిహపర సాధనమయి
తనరు సంతానఫలలాభ మునకుఁగాని.

అట్టిఫలిత మీపవిత్రజన్మయగు జానకివలన నాకు చేకూరునపుడు నిన్నుఁ గట్టుకొనుట పాపముగాదా! అదిగాక నా కేకపత్నీవ్రతము.

శూర్ప—ఛీ! ఛీ!! ఛీ!!! ఆడుదానివలె—అప్రయోజకునివలె నపుంసకునివలె మాటలాడితివి. ఈ తలతిక్క వేదాంత మాడుదాని

నేలుకొనలేని నిర్భాగ్యులనుదుట నాబ్రహ్మ వ్రాసినాఁడు. మగతనముగలవానికి మానినీవాంఛగలవానికి దేహమున జవసత్వములుడుగనివానికి నూగుమీసములైన సరిగ నల్లఁబడనివానికి నీయట్టివానికి యేకపత్నీవ్రతమేమి? మాయన్నయగు రావణునివలె బహుపత్నీవ్రతమేల నీవవలంబింపఁగూడదు; ఇదివఱకు లేకున్న, నిప్పుడేల మొదలుపెట్టఁగూడదు? మాయన్న చూఁడు ముచ్చటగా నెందఱపరకాంతలనెత్తుకొనివచ్చినాఁడో? ఇంకెందఱిని తేదలంచినాఁడో—

సీత—(తన) ఇది చార్వాకునకు సతిగానుండఁదగిననీతివేత్త;

రాము—రాక్షసకాంతవగు నీకట్టినీతి సహజమైనను శూర్పనఖా! ఏకకాలమున బహుజనులతోఁ గలియుశక్తిని పరమేశ్వరుఁడు మనకు ప్రసాదింపకుండుటచేతనే యది ప్రకృతివిరుద్ధమనియు బలవదంగీకృత కార్యమనియుఁ దెలియుటలేదా? అట్టికార్యము పాపముగాదా?

శూర్ప—ఔనయ్యా! నీవు భవనమువిడిచి వనముఁ బ్రవేశించినపుడే సంసారమువిడిచి సన్యాసముఁ దాల్చితివి? నీతో నాకు పొసఁగదు. లక్ష్మణా! ఇక్కడికి రామునిపై నాశ తీరిపోయినది. నీవు సరసుఁడవు. ఎఱ్ఱగా నందముతక్కువగానున్నను, ఏపుగా బొద్దుగాఁ బెఱిగి, పెండ్లము లేక పెటపెటలాడుచున్నవాఁడవు. నీకును నాకును సరిపోయినది. మనకిది యుభయతారకముగ నుండును. రా! రా! నీకు కాంత లేదు. నాకు కాంతుఁడు లేఁడు. ఆపాడుధనుస్సు, బాణములు వదలి, నా కౌఁగిలింతలకు గిలిగింతలిమ్ము. (మీఁదఁబడఁబోవును.)

లక్ష్మ—చీ ! చీ !—పాపీసీ! దూరముగనుండు, ముట్టఁబోకు; మదపుకంపుగొట్టు నీయొడలిని, నాయొడలికిఁ దగిలింపఁబోకు.

శూర్ప—నీయన్నవద్ద నొక కాంతయున్నదని దగ్గఱకుఁ బోలేదు. నీకట్టి ప్రతిబంధకము లేనప్పుడుగూడ తాళుదువా? రా—రా—(చేయిపట్టిలాగును)

లక్ష్మ—ఓసీ చండాలురాలా! నీదురాగతము మితిమీఱు చున్నదేమి. వదలు; చేయివదలు.

[అనుబంధము 7]

(చేయిపట్టి లాగును)

శూర్ప—అబ్బబ్బ! ఎంతచమ్మగనున్నది. ఎంతతీయఁగనున్నది! ధనుస్సు విఱుగ లేదుగద! చూచుకో! దురదపై గోకినట్లున్నది! నేనిట్టిసరసముకొఱకేయేడ్పునది!—ఆమాత్రపుకోపముజూపనిమగడు మగఁడా?—లంకలో నాకొకయిల్లున్నది. రా! అచ్చటికిపోదము. నిన్ను స్వేచ్ఛగా వీపుపైనెక్కించుకొని మునిముండకొడుకులపర్ణశాలలకుఁ దీసికొనిపోయి మొక్కజొన్నపొత్తులవలె చిలగడదుంపలవలె విఱిచి నీనోటికందిచ్చెదను. వారి పచ్చినెత్తురిద్దఱమును కడుపారఁ ద్రావి, తాండవము లాడవచ్చును. నీదెబ్బతో మన్మథుఁడు ముండకొడుకు పూవుదెబ్బలబాధ సగముతీరినది. కాని నీ కౌఁగిలింతచేతగాని మిగిలినది తీరదు. ఈపాడువేషము దీసివేయించి, నిన్ను భాగ్యవంతునిఁ జేయింతును. నిన్ను మాయన్నయగురావణునిపాదములపైఁ బడవేసి, గొప్పయుద్యోగమిప్పించెదను. ముందు కౌఁగిలించుకో! నామాట విను— చెడిపోకు — నాశరీరము కామవికారమున జలదరించుచున్నది. [లాగును]

లక్ష్మ—భ్రష్టురాలా! చెప్పుదెబ్బలతోఁ గాని, నీకీచిరచిర యణఁగదు. ఈదెబ్బ కాచుకో! మన్మథుఁడు కాలికిబుద్ధిచెప్పును.

[చెంపపైకొట్టును]

శూర్ప—అబ్బ! అబ్బ! చీమమిరపకాయవలె నెంతఘాటుగానున్నదిరా నీదెబ్బ! మనుష్యునికింతటిజవసత్త్వములు గలవని నేనెఱుఁగను. నీ చేతులుపడిపోను — నీబలము పాడుగాను—నీసరసము

చట్టుబండలు గాను—రక్తము చిందుచున్నది; తల తిరుగుచున్నది; రామా! రామా!!—నీతమ్ముఁడను రాగమెఱుఁగుననుకొంటిని; గాని మగతనములేనినీవే నయము. లక్ష్మణుఁడు మొండి బండ. చేతికన్న చావమే సరస మనిపించినాఁడు. నీవే సరి; రా! మూతిపైఁ గొట్టిననీ తమ్మునికి ముద్దుఁబెట్టుకొందునా? ఛీ! ఛీ!! వట్టియప్రయోజకపు పెద్దమ్మ—కోపదారిపిండము—వలఁచి మీఁదఁబడినసుందరాంగిని వాయఁగొట్టినాఁడు. ఈకాంత యొక్కతె నీకు ప్రతిబంధకముగనున్న చో—వేపిన కందివడియమును వలె, దీనిని కరకర నమలి తిందును. ఆనెత్తుటిమూతితో నీకు రెండుతీయనిముద్దు లిచ్చెదను.

[దగ్గఱకువచ్చును]

సీత—(భయముతో) నాథా! నాథా! రక్షింపుఁడు.

రామ—ప్రాణేశ్వరీ! భయము లేదు. (దగ్గఱకుఁ దీసికొనును)

లక్ష్మ—ఛీ! పాంసులా! ఛీ! కులటా! నీకు మరణము సమీపించినది (జుట్టుపట్టుకొని)

గీ, భైరవాసురఘోరరూ పంబుఁ దాల్చి
జానకీదేవి సాధ్విని జంపఁదలఁచి,
నిన్ను గవయఁదలంచిన నింద్యచరిత
రయమున వధింతు సెలవిమ్ము; రామచంద్ర!

రాము—లక్ష్మణా! దీనిని ప్రాణములతో మాత్రము వదలుము. దుష్టురాలైనను, మమతపడి వచ్చినదిగాని, కపటమెఱింగినది గాదు.

సీత—నాయభిప్రాయ మదియే—అదిగాక, రాక్షసియైనను, నీమె వనితగదా!

లక్ష్మ — ఓ శూర్పనఖా! శ్రీసీతారామచంద్రుల యనుగ్రహమున ప్రాణభయముఁ బాసి బ్రతికితివి! నీముక్కును, జెవులను గోయవలయునని నాకు మొదటినుండియు నభిలాషగలదు. ఆకోర్కెఁ దీర్చుకొందును (కోసి) పో! నీయన్నతో చెప్పుకో—పో.

శూర్ప — హాహాహాహాహా!! ఓరిదుర్మార్గుఁడా! చండాలుఁడా! పాపాత్ముఁడా! ఎంతపరాభవమొనరించితివి! నాయన్న రావణునితోఁ జెప్పి, ఈదుష్టురాలి నవమానముఁ జేయించి, మీయిద్దఱిని జంపింపకున్న నాపేరు శూర్పనఖ కాదు;చూడు! హా! అన్నా! రావణా. రక్షింపుము రక్షింపుము!!

(ప్రస్థానము)

లక్ష్మ — ముక్కిడిముండవగుట వలన, నీమాటలు నీయన్నకు సరిగ దెలియవేమో! నాని యక్కడికిఁ దీసికొని రా. నేను విపులముగఁ జెప్పెదను.

సీత — నాథా! దీనియార్భాటముచే నీవనమంతయుఁ బ్రతిధ్వను లిచ్చుచున్నది.

లక్ష్మ — అబ్బబ్బ! రెండు గంటలనుండియు నొక్కటేకోలాహలముచేసినయీదానవివిడిచిన శనివదలినట్లున్నది

సీత — సౌమిత్రీ! శనివిడచినట్లుగాక యీశూర్పనఖాభంగముతోడ నేదో యొకమహాకష్టసంబంధముఁ గలిగినట్లు నామది భీతి నొందము చున్నది! —

రామ — జానకీ! కానిమ్ము విధివశంబునవచ్చు సుఖంబులకు మాత్రమే మానవుఁ డనుభవార్హుఁడు గాఁడు; కష్టములును సమానమేఁడు.

సీ. పదుమూఁడువర్షముల్ వనవాసదీక్షను
గావించితిమి;యవి గడచెనేటులో
దినచర్య యొక్కటే తీరునై; మసకష్ట
సుఖసంతతులకెందు చోటులేదు
శ్రీరామవనవాస చిత్రనాటకమునఁ
బ్రథమాంకమునుండి బహుళకష్ట
సంతానములు రాగ సకలదిఙ్మండలం
బులలోన మనకీర్తి మలసియాడు

గీ. నరవినాశకర్ణ నాశికాచ్ఛేదన
కథయెరాను నాటకమున మూల
వృత్తమగును; గాన విమలమై యాచంద్ర
తారమగును మనదు ధవళకీర్తి॥

తమ్ముఁడా! కాలకృత్యములకు వేళయైనది గాదా

లక్ష్మ — చిత్తము మనముపర్ణశాలకరుగుదము.

(అందఱుప్రస్థానము)

ప్రథమాంకము.

శ్రీ

సుగ్రీవ పట్టాభిషేకము.

ద్వితీయాంకము

ప్రథమదృశ్యము-రావణునిసభామందిరము.

(ద్విజిహ్వుఁడు ప్రవేశించును.)

ద్వి—ఆహా! ఏమి? నిండుకొన్న యక్షయపాత్రలవలె నీయాసనములు, అయ్యవార్లగారినట్టింటివలె నిర్మానుష్యమైన యీరావణసభాభవనంపు,సొంపు. నేనే మొదటివాఁడనా నేటికి? శ్రీ నాదేయైనదే!

(తెరలో)

ద్విజిహ్వా! ద్విజిహ్వా!

ద్వి—ఆ! ఎవరువారు? ప్రహస్తుఁడా?

(తెరలో

ఏమనుచున్నావు? శ్రీనీదే యనియా?

ద్వి—ఔను కాదా మరి? శ్రీ నాది; చుక్క నీది; దెబ్బలుతరువాతవారివి.

(తెరలో)

హేహే హే!నీకింక శ్రీకూడనా?కల్యమువదలి కవిత్వములో బడితివిగాదా?

ద్వి —ఔను. అయిన?

(తెరలో)

కవికిని, శ్రీకిని, చుక్కెదురుగాదా?

ద్వి—ఆప్రారబ్ధము స్వకపోలకవులకు లే.

(తెరలో)

స్వకపోల కవులని, పరకపోలకవులనీ, రెండుజాతులుకూడనా? కర్మము!

ద్వి—కాదా? మాతాతగారి ప్రతతాటియాకు పుస్తకములపై పేర్లుమార్చి నేను కవినగుచుంటిని. ఇట్టినాకు ధనముండదను శాపము లేదులే?

(తెరలో)

ఏకవికైన దరిద్రమే లే! నీకపకీర్తి యొకటధికము. హే-హే-హే-

ద్వి—"హే-హే-హే-" యని చాటునసాగెద వేమి? రా—సభకు రా.

(తెరలో)

వచ్చుచున్నాను.

ద్వి—ఆహా! గున్న యేనుగంత తేలికముండకొడుకు; రోకటిబండవలె నడచునప్పటికే సూర్యాస్తమయమగును.

సీ. కడుభారమౌట వె న్కకుఁవ్రాలు తలవాఁడు
నూతినిబోలు పె న్నోటివాఁడు
కత్తికిలొంగని గుత్తంపుతలవాఁడు
జానెడుగుబురుమీ సాలవాఁడు
పెనుబానమీరిన పెద్దకడుపువాఁడు
కంఠానగలలింగ కాయవాఁడు
చింతనిప్పులుగ్రక్కు చిన్నకన్నులవాఁడు
వేలరుద్రాక్షల మాలవాఁడు

బొల్లిబొల్లియేడ్పు | కల్లనవ్వులవాఁడు
నడిమివయసువాఁడు | నడుమనడుము
చిఱ్ఱుబుస్సుమనుచు | జీకాకుపడువాఁడు
డోరరంగువాఁడు | దొంగవాఁడు.

(ప్రహస్తుఁడు ప్రవేశించును.

ప్రహ—ఆచార్యోత్తమ! నమస్కారము.

ద్వి—ఓహో! నేనెఱుఁగుదునండి నేనెఱుఁగుదునండి. మీరూరక వంకదండములు పెట్టుటయేగాని అంతకంటెను మరేమియును లేదండి. మహారాజబంధువులు, మంత్రులు, మీరు మామొగము చూచెదరండి.

ప్రహ—నేను బంధువుఁడనే కాని, మీరుమిత్రులు, పాత్రులు, అపాత్రులు, సత్క్షేత్రులు, అర్ధరాత్రులు, అక్షయపాత్రులు, అంధనేత్రులు, అపశృతిగాత్రులు, మంగళసూత్రులు, లంకాయాత్రులు, విరేచనమాత్రులు.

ద్వి—ఆ! ఆ! చాలుచాలు. అట్టేచదవకు; అట్టేచదవకు. నాకు పైకోటి కవిత్వము చదువకు.

ప్ర—సరిగాని, కవిగారూ! మీరు కలరాగంగ వెఱ్ఱులనువదలివేసి, గణయతిప్రాసలలోఁ బడితిరేమి?

ద్వి—ఇదిగో! ప్రహస్తా! నీకొక్కటే పరమ రహస్యము చెప్పుచున్నాను విను. కవిత్వమంతసులభజీవనోపాయవిద్య నాకింకొకటి కనఁబడలేదు, దానికి కావలసినవెల్ల పదిపుస్తకములు. గణమక్కరలేదు. నీశ్రాద్ధమక్కఱలేదు.

ప్ర—పదిపుస్తకము లెందులకు?

ద్వి—ఎత్తివ్రాయుటకు మరొకగ్రంథము వ్రాసితినని చెప్పుకొనుటకు.

ప్ర—మీకవిత్వమిట్లే యేడ్చుచున్నట్లా?

ద్వి—ఆహా! అవ్యాహతముగ తానేడ్చుటయేకాదు. పదిమందినేడ్పించుచున్నట్లు. కాని, ఒకగట్టిచిక్కు మాత్రము వచ్చుచున్నదోయి! పూర్వపుకవిముండకొడుకులు వ్రాసినవి నాకర్థముకాక చచ్చుచున్నాను.

ప్ర—కేకలు వేయకు. ఇంద్రజిద్విభీషణులు వచ్చుచున్నారు.

[ప్రవేశము—ఇంద్ర. విభీ.]

విభీ—కుమారా! తండ్రిగారింకను సభాశాలకు రాలేదు.

ఇం—ఇదిగో! మనబానకడుపు ప్రహస్తుఁడు. ద్విజిహ్వుఁడు నిందేయున్నారు. తండ్రిగారు వచ్చుసమయమైనది.

ప్ర—ఓహో! బాబుగార్లా! దయచేయండి! దయచేయండి!

ద్వి—(స్వ) అదిగో! ఇచ్చకాలముండకొడుకు?

(తెరలో)

జయ! శ్రీమద్దేవాంతకనరాంతకసార్వభౌమునకు జయ! పరాక్రమవిజిత ధనాధినాథునకు జయ! త్రివిక్రమాది సమస్తదివిజగణపరిపూజితపాదారవిందునకు జయ!

(రావణుఁడు ప్రవేశించును.)

అందఱు—పరాక్! దశగ్రీవరాజేంద్రా! పరాక్!

రావ—తమ్ముఁడా! విభీషణా! కూర్చుండుము. కుమారా! మేఘనాథా! ఆసీనుఁడవుగమ్ము.

విభీ—
ఇంద్ర } (కూర్చుందురు.)

రావ—ఇదిగో! ద్విజిహ్వప్రహస్తులిక్కడనే యున్నారు. సరి మాకీదినమున బాగుగ ప్రొద్దుగడచునన్నమాట.

ప్రహ—చిత్తము. చిత్తము........ ద్విజిహ్వా! నీవు మాటాడవేమి?

ద్వి—నేను గీవలె ముఖప్రీతులాడు శుంఠనుగాను.

ప్రహ—అట్లయిన నేనటరా శుంఠను? చండాలుఁడా!

రావ—సరిగాని, ... ద్విజిహ్వా! నీకుకవిత్వముతో పాటు ప్రశ్నశాస్త్రమేమైనఁ దెలియునా?

ద్వి—చిత్తము. కొంచెముగఁ దెలియును.

రావ—అబ్బ! నీకెన్నివిద్యలలో శక్తి యున్నది?

ద్వి—మహాప్రభూ! తమదయవలన నరువదినాల్గు విద్యలలోన సమానపాండిత్యమున్నది.

ప్ర—మహాప్రభూ! వీనికరువదినాలుగు విద్యలలో శక్తి యున్న మాట వాస్తవము. కాని, వాకఖలవిద్యలలో శక్తి యున్నది. నేను దేవర వారిమంత్రిసగులచేత లౌక్యమందేగాని, పాండిత్యమునందు నన్నుతమరు పరీక్షింపలేదు.

ద్వి—చిత్తము. దేవా! పూర్వము వేదములు శ్వానమూర్తులై దత్తాత్రేయునాశ్రయించినటులే యఖిలవిద్యలు గాడిదలై వీనినాశ్రయించినవి.

ప్ర—మహారాజా! నిజమే! ద్విజిహ్వుఁడనగా నావిద్యామూర్తులగు నరువదినాలుగు గాడిదలు కలిసిన స్వరూపమనినమాట.

ద్వి—నేనుగాడిదనని వీఁడాక్షేపించుచున్నాఁడు. మహారాజా! సెలవైనచో గాడిదెను గావున, మూతిపైనీచ్చు యొక్కటిలిగులనిత్తునా?

ప్ర—దానవసార్వభౌమా! తన్నుఁదానుగాడిదనని చెప్పుకొనుచున్న యీనీచుఁడు తమ్ముమహారాజాయని సంబోధించుచు మీరుగాడిదలకు మహారాజులని తిట్టక తిట్టినాఁడు. సెలవైనచో నీగాడిద చెవులు గోసివిడిచెదను.

(తెరలో)

చెవులను ముక్కును గోసివిడిచెనా పాపాత్ముఁడు? చెల్లెలా! రా! రావణరాజేంద్రుని దగ్గఱకు రా.

ఇం—ఆ! ఆ! అదేమో వినవిందు.

వి—అయ్యో! అదేమి? మనశూర్పణఖ కాభీకరాకారము?

(శూర్పణఖ ఖరదూషణులతో ప్రవేశించును.)

(అనుబంధము. 10)

ఖరు—అన్నా! మాయిద్దఱను వదలుము. దీనిముక్కుగోసిన వాని గొంతుగోసెదము.

దూష—ఓసీ! మాముద్దులచెల్లెలా! శూర్పణఖా! నీయేడ్పు పెద్దన్నయ్యతో చెప్పుకో!

రావ—శూర్పణఖా! హాహా! నీముక్కుచెవులు గోసినవాఁడెవ్వఁడు? అంతటినిర్భాగ్యుఁ డెవ్వఁడో చెప్పుము. వానినిప్పుడే కరకర నమలి తిందును.

సీ. మానంబుదివ్యవి । మానంబుహరియించి
యలకుబేరుని లంక । కవలనెట్టి
తూపులుపదియు వా । ల్చూపులిర్వదినింపి
యలమయుద్ధృతి సుత । నపహరించి
కరదండగతిచేత । కాలదండాహతి
నణగించి యముని దీ । నాత్ముఁ జేసి
గాత్రింబున సహస్ర । నేత్రింబులందున
వజ్రిపాణికిరక్త । వారులిచ్చి
పటుభయంబున భువనముల్ । పదియునాల్గు
గడగడవడంకి నిరత మం । జలిఘటింప

శాసనమొనర్చు రావణ సార్వభౌము
చెల్లెలవు నిన్నెవండిట్లు జేసెనమ్మ.

ఇం—అత్తా! ఏమిది! మేమందఱము జీవించియుండఁగా నిన్నొకతులువ యిట్లు జేసెనే?

క. అత్తా! యీదుర్గతి నీ
కిత్తరి నే కలుషకర్ముఁ డిడెను తెలుపు మా
మత్తునివాలుకఁ గోసెద
కత్తికి నెఱఁ జేతు కండ కావరమణఁతున్.

విభీ—సోదరీ! ఏపలువల తెరువున కరిగి యీబాధ దెచ్చుకొంటివమ్మా?

శూర్ప—అన్నా! రావణా! పొట్లకాయలవలె నిరువది చేతులు, తాటిపండ్లవలె పదితలలున్న పనిన చూటయేగాని తోఁబుట్టినదాని ముక్కుకోతకు ప్రతీకారము చేయు శక్తి లేనప్పుడు మరియిన్ని తలలున్న నేమిలాభము? మరిన్ని చేతులున్న నేమిఫలము?

రావ—ఆ! ఆ! ప్రతీకారము చేయలేని పందయెవఁడు? పగఁ దీర్చుకొనలేని పౌరుషహీనుఁ డెవ్వఁడు? శూర్పనఖా! నీకర్ణనాసికాచ్ఛేదనకారణుఁడగు పాపాత్ముని నామరూపాదుల నెఱిఁగింపుము. నామావశేషము చేసివచ్చెదను.

పంచచామరము.

అహా! యిదెంతభీకరప్రహారమో ప్రమాదమో
మహామహోద్ధతిన్వహించి మాయఁ జేసి నీపయిన్
సహాయహీనఁ గాగ వేగ పొగదీసి ముక్కుఁ గో
య హా దశాననుండు వానినంతమందఁ జేయఁడే.

ప్రహ—అమ్మాయీ! అన్నయ్యగారికి నీవెతలఁ జెప్పుకొనుము. ఆగలువపుజంపి వాని శిరస్సును నీకుదెచ్చియిచ్చుటకు, నావంటి [illegible]

ద్విజి—ప్రహస్తా! ఇచ్చకపుమాటలకేమి లే; తరువాత పుచ్చి మొగురుట చూచుకో!

రావ—అమ్మాయీ! నిన్ను పరాభవించిన చెనటి స్వర్గమర్త్యపాతాళంబుల నెందుడాగియున్నను సరే!, మండితగదాగండంబున వాని భుజాదండంబును పటాలునఁబ్రద్దలు జేసి శాంతినందుదును. సురఖేచర యక్షగరుడగంధర్వ కిన్నరాధములలో వాఁడెవ్వఁడో వచింపుము.

శూర్ప—అన్నయ్యా! వాఁడంతదూరపువాఁడుగాడు. నన్ను పరాభవించినవాఁడు కేవలమొకమనుష్యుఁడు.

రావ—హాహాహా! మనుష్యుఁడా! హాహాహా! మనుష్యుఁడా! అమ్మాయీ! మనుష్యునకు భీతిల్లితివా?

అందఱు—హే హే హే హే హే—మనుష్యుఁడా!

(నవ్వుచున్నారు)

విభీ—సభ్యులారా! ఏటికీయల్లరి? మనుష్యుఁడన్నంతనే పెద్దయల్లరిచేయనేల? మానవభీకరమూర్తియగుశూర్పనఖను పరాభవించుశక్తిఁగలవాఁడగుటచేతనే, యూనరుఁడెవ్వఁడో సామాన్యుఁడు కాఁడని బోధపడుటలేదా?

ఇంద్ర—తాతానుజా! ఎవ్వఁడైననేమి? నరుని పరాభవమున కీమెచేసిన యార్భాటము నవ్వఁదగినదే?

రావ—అమ్మాయీ! ఏమిది?

గీ. భ్రమనహించెనో? నీబుద్ధి బలము చెడెనో?
తొంటిశూర్పనఖవుగావో? దుర్మదుఁడగు
నరుని కరకరనమలక నాకుఁ దెలుపఁ
గాదలంచితివిది సిగ్గు గాదటమ్మ.

విభీ—దానవసార్వభౌమా! ఆనరుని నామరూపాదులను, మన చెల్లెలెఱింగియుండెనేని—

రావ—అమ్మాయీ! వాని పేరేమి? వానిరూప మేమి?

శూర్ప—అయ్యో! వానిపేరు మాసిపోను. వానిరూపము మండిపోను. నన్నింత జేసినవాఁడిన్నాళ్లింకను బ్రదికియుండుట నాకు సిగ్గుగాదుగాని, అన్నవని నీతో చెప్పుకొనవచ్చుట సిగ్గా? వాఁడు నా పైనమోహమునఁ బడఁగా నేను సమ్మతింపక పోఁగా వానితమ్ముఁడు నాముక్కు చెవులు గోయుటను నీతోఁ జెప్పుకొనుట నాదితప్పా! కాక వానివెంటనన్నుఁదగుల్కొని పొమ్మంటివా? నరుఁడని మీకింతనిర్లక్ష్యమా! ఇందరుండియు నాకేప్పుతప్పలేదే! అన్నవు; దేవతలను బెదరించినవాఁడవు; పదితలలుగలవాఁడవు; నీవేమో మిడుకుదువని, నేను నీతో మొరబెట్టుకొనఁగా నన్నే చీవాట్లు పెట్టసాగితివా! ఇంటను,బయటనుఁగూడ నవమానింపఁబడిననేను బ్రదుక నేల? అన్నా!ఖరా! నాకు సముద్రమునకు దారిఁజూపుము. అందు మునిఁగిచచ్చెదను.

(ఏడ్చుచున్నది.)

ద్వి—(తన) మూఁడుగడియలలో సముద్రము దాటి చని ముక్కుఁగోయించుకొని వచ్చినముండకు దారి యింకొకరేలచూపవలెను?

రావ—శూర్పనఖా! నీశత్రువుంజంపఁజాలనంటివా? వాని యున్కియు రూపము నెఱిఁగింపుము. ఇఁక శాంతింపను.

ఖరు—సోదరా! దానవసార్వభౌమా! మీరీవృత్తాంత మరయుచుండుడు. మేమానరపురుగుల జాడ నెఱుంగుదుము వేగ సంహరించివచ్చెదము,

రావ—ఖరదూషణులారా! అట్లేకానిండు.

ఖరు—
దూష— } ప్రస్థానము.

ఇంద్ర—అత్తా! వారివృత్తాంతముం దెలుపుము.

శూర్ప—ఈతాపులపర్ణశాలలో, నీలిమందురంగు వాఁడొకఁడు; చిందూరపురంగువాఁడొకఁడు; అందమైనయాఁడుదానినిఁ దెచ్చినారు. అన్నా! రావణా! ఆయాఁడుది నీకుతగినదిరా!

ద్విజి—హే-హే-హే అమ్మాయిగారికి ముక్కుపోయినను, బాబుగారికి ముద్దులాడి దొరికిన నంతెచాలు.

రావ—శూర్పనఖా! ఆవన్నెలాడి యెట్టిసౌందర్యముగలది?

శూర్ప—అన్నా! దానిమొగమప్పడము- దానిపెదవి యావకాయ! నీవిదివఱకుతెచ్చిన యేయాఁడుదియు, దానిగోటిపాటిసేయదు. అప్సరాంగనలు దానిపై బలాదూరు.

విభీ—అమ్మాయీ! ఆడుదానవు; మగవాలివి; నీకీ సంభావణము తగనిదిసుమా?

రావ—విభీషణా! మనశూర్పనఖకింకను జిన్నతనము! కావున నంతవివేకముగ మాటలాడుట తెలియకపోవచ్చును;— అమ్మాయీ! ఆనయలపేరేమి?

శూర్ప—ఒకనిపేరు రాముఁడఁట! ఇంకొకనిపేరు లక్ష్మణుఁడఁట? దశరథునిపుత్రులఁట! వారి దయోధ్యయఁట. ఆవనిత రాముని భార్య సీతయఁట!

రావ—ఏమీ! జనకతనయ సీతయా! ప్రహస్తా! వెనుక నొకమారు మనమీసీతాస్వయంవరమునకే కదా వెళ్ళినది!

ప్రహ—మహాప్రభూ! చిత్తము.

ద్వి—(అప) అవమానముకూడ నప్పుడు జరిగినట్లు జ్ఞాపకము!

ప్రహ—(అప) ఛీ! దాసుడా! అమాట లిప్పుడేల?

రావ—అమ్మాయీ! ఆడుదానవగు నిన్ను పరాభవించిరి గావున, వారియాడుదానిని నేను పరాభవింతును. నీవింక నంతఃపురమున నరుగుము. ఆహా! చాలును. శ్రవణానందముగ వినఁబడియె. నాఁడు జనకరాజేంద్రుఁడు స్వయంవరముసాటించినప్పుడు సకలరాజులలో దలవంపుగా నాకుపరాజయమును, నీరామునకు విజయమునుఁ గలిగె గదా! కానిమ్ము. అప్పుడు తప్పినను సీతనుముదాలింగనంబిప్పుడు తప్పదు. శూర్పణఖా! నీవరుగవచ్చును.

శూర్ప— [ప్రస్థానము.]

రావ—ప్రహస్తా! రాష్ట్రము జాగ్రత్త నేను మాయాబలమరీచుండగుమారీచుని యాశ్రమమున కేగి, సీత నెట్లు పొందగునో యాలోచింతును; మీరందఱు జాగ్రత్తగ నుండుఁడు.

విభీ—అన్నా! క్షమింపవలయు. నాదొకప్రార్థన.

రావ—తమ్ముఁడా! ఏమి?

విభీ—

సీ. పదియునాల్గేఁడుల । పసితనంబునఁదాట
కాంతకుఁడై కీర్తి । నందినాఁడు
ధరణీశవంశకాం । తారదావానలు
పరశురాముని భంగ । పరచినాఁడు
కనుమూసి తెఱచినం । తనె నారచాపంబు
నంచితశక్తి ఖం । డించినాఁడు
కౌశికుయజ్ఞంబు । గాపాడువేళ సు
బాహుని జీవంబు । బాపినాఁడు
ఇచట నారదమౌని । యనేకమార్లు
భగవదవతారమితఁడని । పల్కినట్టి

ధరనమోఘబాణాసన । ధాముఁ రాము
పగనుసాధింపఁదలఁతువే । భ్రాంతి నీకు?

రావ—ఛీ! ఛీ! రాఘవమార్గాధమా! కులనాశకా! శౌర్యరసప్రధానమైన రాక్షసకులంబునఁ బుట్టి పూరికింగొఱగాని పరాధముని బట్టువలెఁ బొగడుచుంటివటరా! అధమా! విభీషణనామా! గారవము నీయందు విధ్వంసమయ్యెఁ గదరా!

ద్వి—(అవ) మహాప్రభూ! విభీషణనామమున్నంతనే శూరుఁడగునా! మొట్టికాయలు కూరకుపనికివచ్చునా?

విభీ—అన్నా! నామాటలిప్పుడు మీకు శౌర్యహీనములుగ, నహితములుగఁ దోఁచినఁ దోఁచుగాక! మీహితముఁగోరి వచించెదను. పలుదుర్బుద్ధులుపదేశించువారనేకులు లభింతురుగాని, యొక్క సద్బుద్ధి చెప్పువాఁడు దొరకఁడు. మీ మెప్పువడయవలయునని, మీకానందముగ నుండునని, నాలుగుమెతుకులకాశించి, మీముందు బ్రదుకునరుడు తమయుపదేశములవలనఘటిల్లనున్న మహావిపత్తులనరయక, నిరంతరము మీచెవినిఁ జేరి యిచ్చకములాడునీచులమాటలు వినకుఁడు; వారువచించునవి తొలుత హితములుగనున్నను తుదకు నాశనమునుం గూర్పకపోవు. ఒక్కతల్లికడుపునఁబుట్టి యొక్క చనుబాలచే బ్రదికి యొకకండ చెదరి యుద్దరమైన మీహితమే నాకు వాంఛనీయము; కావునఁ దెల్పుచున్నాను. ఒకయాడుదానిమాటలు విని, శ్రీరామునితో వైరముం దెచ్చుకొనవలదు. సీతనుఁ దెచ్చి కౌఁగిలితోఁదలఁగోరుకొందురేమి? అయ్యయ్యో! రావణరాజేంద్రా; నామనవివినరా? రానున్న మహోపద్రవములను ముందుగ నాలోచింపుము. గొప్పసార్వభౌముఁడవే! ముందుగతి నాలోచించుకొనవలదా సోదరా!

ఇంద్ర—తాతానుజా! ఏదియో మహోపద్రవమంటివి! కొంచెము చెప్పుము; వినఁదలచితిని.

విభీ—వినఁదలఁచితివి; కనఁదలఁచితివి; అనుభవింపఁదలఁచితివి

ఇంద్ర—దానికేమి లెండు—జయాపజయములను నిర్ణయము చేయుటకు; మీరే సమర్థులుగారు; మీమాటలకు భయపడువాఁడనుగాను.

విభీ—భయము, నామాటలకుఁగాదు; రాముని వ్రేటులకు.

ఇంద్ర—

అబ్బ! రాముఁడు—గీముఁడు—ఎంతసేపటినుండియు నీనరకీటకమును మాగధునివలె స్తుతించుచున్నారు. వినలేక చెవులు చిల్లులుపడుచున్నవి. మనస్సు పుండువడినది. అరకాలిమంట బ్రహ్మరంధ్రమునకుఁ గొట్టుచున్నది. పెద్దవారనిసహించి నోరుమూసికొని, తండ్రిగారి మొగముచూచి—కోపమణచుకొంటిని. రామకథాస్తోత్రము నింతసేపటినుండియు, విధిలేక వింటిని. ఇఁక సహింపను. మీరు రాముని పేరెత్తవలదు. పదునాలుగులోకములను గడగడలాడించిన రావణరాజేంద్రుని చెల్లెలఁట. ఒకనరాధమునిచే పరాభూత కాఁగా నోరుమూసికొని లజ్జలేక పౌరుషములేక ఆ ముక్కిడిదానిమాత్రమైన చీమకుట్టినంత చింతయైన లేక నూరకుండవలసినదఁట హి—హి—హి—హి—హీ

విభీ—ఛీ! బాలకా! మేఘనాథా! ఛీ! నీకేమి తెలియునురా! ఇంకనుఁ గన్నులైన పూర్ణముగఁ దెరచితివఁటరా! అప్పుడే పెద్దలదూషింతువా? కారులేల ప్రేలెదవు? రాముని జంపుట, నీతరముగాదు, నీతాతతరముగాదు. రావణా! నాపలుకులువినుము. చెడకుము; సీతను దెచ్చుతలంపుమాత్రము మానుము.

రావ—విభీషణా! ఏమిది? నేను స్వామఁడ వైరిపోనావ రాక్రమమెఱుఁగవో విభీషణుఁడవే కావో ఏటికీయుపన్యాసము? ఏటికీవాగ్వ్రియము?—

కవిరాజవిరాజితము.

సురగరుడోరగ కాంతలఁ దెచ్చివి శుద్ధతలంబుల నుంచుటినా
సురపతులను చెరనిడి, కడువడి, కడు శోభలనందుచు నుంటినిగా!
హరిహరులజుఁడును, నమరపతియు, నాయంతకుఁ డింతయు, భీకరసంగరమున డీకొని గెలువఁగ జాలరు; కారులు ప్రేలెద వేటికిరా?

విభీ—అసురాధ్యక్షా! ఆగ్రహింపకుము; మనకేదియో వినాశముగల్గిన సూచనలిదివఱకే కల్గినవి. దానికిఁ దోడుగ, మీకిట్టి బుద్ధియుఁ బుట్టినది. లంకకు రాఁబోవు కీడును, పశుపక్షి క్రిమికీటక పంచభూతములు సూచించుచున్నవి.

సీ. సవనాజ్య కలశంబుఁ దవిలెను క్రిమికోటి,
 త్రేతాగ్నిగణముల దీప్తులార
నంబుదసంఘంబు లస్రంబువర్షించు
 గబ్బిలంబులు గృహా గ్రముల వ్రేలె
కాలాంకనమునఁ జండ కరుడు విభాసిల్లె
 ఘనభీమగతి ధాత్రి కంపమందె
కూయుజంబూకము ల్గూడి సంధ్యలయందు,
 తోకచుక్కలు మింటఁ దోఁచెదరుచు,
క్షీరదానలవము సేయవు గోవులు,
కంధరంబులేని కాలశక్తి
రాత్రులందు దిరుగు రౌద్రస్వరూపియై
విలయసూచకంపు పథముగాఁగ.

రావ—విభీషణా: నీవెఱ్ఱియెగాని, నామతము మరల్ప నీతరమగునా? చిరకాలమునుండియు నీసీతపై నేను కన్ను వేసియుంటిని. సమయమొదవినప్పు డట్టిదానిని వదలెదనా?

ఆ. అసురవీరులెల్ల హతమైన సరియె, రా
మాస్త్రవితతి మచ్చ రాలి దూల్చి
లంక నంబురాశి గుంకించినను సరే
పుడమిసుతను విడువ విడువనయ్య.

విభీ—మీకుమాత్ర మీవెఱ్ఱితనమేల ? ఎన్నటికైన జానకి మీకు మాత్రము దక్కనుకొంటిరా ?

గీ. బాడబానల శిఖచల్ల బడిన సరియె
నినుఁడు చంద్రుఁడు భూమివ్రాలినను సరియె
ధరణి గిరగిరదిరిగిన సరియె; సాధ్వి
సీత తథ్యంబుగా మీకుఁ జిక్కదయ్య॥

రావ—సరే ! కానిమ్ము; విభీషణా ! అట్లే కానిమ్ము. ఆసీత దొరకకుండుటెట్లో నేనును చూచెదను. ఇంక నాతో నీమాట ప్రస్తావింపవలదు.

విభీ—తమచిత్తము.

రావ—ప్రహస్తా ! నేటికి కొలువు చాలింతము. తెల్లవాఱు జామున నే నాకు మారీచాశ్రమమునకేఁగఁదగు రథము సిద్ధపఱపుము

ప్రహ—భాగ్యము

(అందఱు ప్రస్థానము.)

శ్రీ

సుగ్రీవపట్టాభిషేకము.

తృతీయాఙ్కమ్.

ప్రథమదృశ్యము—పర్ణశాల.

ప్రవేశము—సీతా, రామ, లక్ష్మణులు.

రాము—జానకీ ! ఔను. నీవనినట్లు, స్వప్నములు కేవల మనృతములుగావు ఒక్కొకప్పుడు నిజములేయగును. ఐనను, నీవు గాంచిన, స్వప్నవృత్తాంతమేమి ?

సీత—నేటి రేయి వేగుజామున, ద్విజకులకలకలారావంబులు దిశల వినంబడువేళ నెప్పటియట్లుమెలకువరాక, నన్నెక్కడనుండియో పాడునిద్రవచ్చి యావహించెను.

లక్ష్మ—అమ్మా ! ఎక్కడనుండియో యననేల ? మొన్న పగలంతయు కాకాసురునితో మనమందిన యలమటచాలదే

రాము—జానకీ ! అప్పుడేమైనది ?

సీత—అప్పుడు నాకొక్క స్వప్నమువచ్చెను; అందు—

గీ. కామరూపులు, దనుజులు, కంచురథము
లెక్కి పదునాలుగువేలు, బలీయులగుచు—
బాణబాణాసనములతో, భండన ప్ర
చండసంగ్రామతలమున సమసినట్లు.

రాము — వైదేహీ ! ఇదేమి ? ఎవరిచేనమసిరో వచింపక పోయితివి !

లక్ష్మ — మహాప్రభూ ! క్షమింపవలయు—

గీ. నలుమొగంబుల పద్మసంభ జాతుఁ డజుఁడు;
వేయిమొగముల శేషుండు విశ్వమోహ
నప్రమోదులౌ తమ్ము వర్ణనము సేయఁ
జాలరన, నే ముఖస్తుతి నలువ గలనె ?

(తెరలో)

నలువకేమి ? తమ్ముఁడా ! దూషణా ! మనశూర్పణఖకా పాపులుచేసిన దానఁగు మనరోమరోమకూపంబుల నలుపుట లేదా ?

సీత — (భీతితో) ఆర్యపుత్ర !— ఆర్యపుత్ర !!—

లక్ష్మ — అమ్మా ! భయపడకుము. మహాపతివ్రతవగు నీస్వప్నము ప్రత్యక్షమగుచున్నది. మిగతపనియు నీమహాత్మునిచేఁ దీరఁగలదు.

రామ — సౌమిత్రీ ! జానకిని దూరముగఁ గొనిపొమ్ము. కర్ణనాసికాచ్ఛేదనమునందిన. దనుజకాంత పక్షమూని వచ్చుచున్న రాక్షసులగుంపువలె నున్నది. సుకుమారియగు, నీకాంతకదనరంగముం గాంచి సహింపఁజాలదు.

సీ. వీణాస్వనములకు వెఱగందు సుందరి,
జ్యాటంకృతులకు, భీతాత్మయగునె ?
వనజరేణువులకు కనులు మూసెడు లేమ,
రింఖారజముల కు దీకపడునె ?
పన్నీరువాన సైపఁగలేని కోమలి
శోణవర్షముఁ గాంచి దీనయగునె ?

భ్రమరఝుంకారవి భ్రమములోర్వని గోల,
దనుజార్భటుల కెంత తల్లడిలునె ?
కుసుమపాతంబునకు మదిఁ గుందు చెలువ,
శరనిపాతంబుఁగని, యెట్లు సైపఁగలదొ ?
భయదరిపుకోటిఁ బరిమార్చి వచ్చుదనుక,
కాచియుండుము తమ్ముఁడా ! కాంతనచట—

సీత — నాథా ! క్రూరదానవులతోడ భయంకరమగు సంగ్రామము మనకు ప్రాప్తించినదనినతోడనే, నాగుండెలుతల్లడిల్లుచున్నవి

లక్ష్మ — అమ్మా ! ఎంతవెఱ్ఱిదానవు ?

ఉ. దానవులైననేమి ? ఖలదైత్యసమూహములైననేమి ? యీ
మానవనాథ జన్మకిఁక మానునె ? వీరవిహారకార్యముల్,
కాననవాసమందున, సుఖంబులు గల్గునె ? నాందియయ్యె; నీ
మానితనాటకంబునకుమానకు యుద్ధము మంగళాంతమున్

రాము — జానకీ! దానవులు సవిధభూములకువచ్చినారు; నాకే భయమును లేదు. ఈలక్ష్మణకుమారుఁడు నిన్ను పరిరక్షించును. ఇతనితో దూరముగ నరుగుము.

సీత — నాథా! మీకు సదా మంగళ మగుఁగాక! రాక్షసులతోడ యుద్ధంబున కడుజాగరూకతతో మెలంగుఁడు.

(సీత, లక్ష్మణుఁడు ప్రస్థానము.)

(ఖరదూషణులు సాయుధులై ప్రవేశించుదురు.)

ఖర—
దూష— } ఓరి మానవపిపీలికమా ! నీవఁటరా మాచెల్లెలి ముక్కు చెవులం గోసినది? రే! ఆయుర్దాయహీనుఁడా ! నీజీవితం

బీక తుదముట్టినది. మా పదునాలుగువేలకంచురథంబులతో యుద్ధము సేయుము రమ్ము.

రాము—లోకకంటకులారా! మిమ్మిప్పుడే హతమార్చెదను; రండు.

(అందఱు ప్రస్థానము.)

ద్వితీయదృశ్యము—మారీచాశ్రమము.

ప్రవేశము—మారీచుఁడు జపముచేసికొనుచుండఁగా రావణుఁడు.

రావ—(దగ్గఱ కేగి) మామా! నీయల్లుఁడు రావణుఁడు నమస్కరించుచున్నాఁడు.

మారీ—ఇష్టప్రాప్తిరస్తు. దానవేంద్రా! రాకరాక రాకవోలె నాయాశ్రమంబునకు వచ్చితి వేమైన విశేషంబులు గలవే?

రావ—మామా! మారీచా! దానవులము; మనకు విశేషముల కేమి కొఱఁత?—ఇప్పుడు ముఖ్యముగ నీసహాయ మపేక్షించి నీకొఱకు వచ్చితిని.

మారీ—దానవేంద్రా! అది యేమి?

రావ—విన్నవించుచున్నాను. మారీచాగ్రణీ! ఇది నీకు నయితము పగఁదీర్చుకొనుటకు మంచిసమయము. వంటయింటికుందేటివలె పూర్వవిరోధి యొకఁడు మనచేజిక్కినాఁడు.

మారీ—రావణా! ఎవ్వఁడా పూర్వవిరోధి?

రావ— సీ. బొడ్డైననూడని । పూపప్రాయమున నీ
తల్లినిఁ గూల్చిన । బల్లిదుండు
కౌశికుయజ్ఞంబు । గాపాడు వేళ నీ
సోదరుఁ ద్రుంచిన । శూరవరుఁడు

అపుడు నీ వెదిరింప । నంబుమధ్యమున ని
న్బడఁగొట్టినట్టి దో । ర్బలయుతుండు
మైథిలుకడ వవ । మానంబునే నంద
సీతనుగొన్నట్టి । పాతకుండు
భార్యతో సోదరునితోడ । పంచవటిని
జేరి, శూర్పణఖకు ముక్కు । చెవులుఁ గోసి
గర్వముననున్నవాఁడట । గాన సీత
నెటులయిన నేను హరియింప । నెంచినాఁడ.

మారీ—రావణరాజా! పాపకార్యాలవాలంబగు దానవవంశంబున జనియించినదే చాలక చేయరాని దుష్కార్యముల్ చేసి, పొందరాని యనుభవంబులం బొంది, యిఁక నీపాపజీవితంబులు చాలునని ప్రాణంబులు విసవి, నేటికీయాశ్రమంబునుఁ జేరి, కైలాసాధిపతిని భజించుచు, కాలము గడుపుచుంటిని; నన్నేల ప్రేరేచి రామునిపైకం పెదవు! రామబాణంబుల చవి నీ వెఱుంగవు. కాని, తాటకసుబాహువధసమయమున, నారామచంద్రధనుర్ముక్తతీవ్రనారాచంబులరుచి నేను బాగుగ నెఱింగియుంటిని; మానుము రావణా! నీవీదుర్మతమును మానుము. పరనారీమానభంగంబు మహాపాతకంబు; పడుచుఁదనంబున నున్నంతకాలము మహారాజనని గర్వించి క్రిందుమీఁదులు తెలియక వలదనువాఁడు లేక, స్వేచ్ఛావిహారంబు యథేచ్ఛగా సలిపినన్నాళ్లు పాపచింత పరలోకచింత స్వాంతమున నుంతయైనఁ గలుగకున్నను, దండింపఁ బైనదండధరుఁడు లేఁడే? సాక్షులై, లోకచక్షులగు సూర్యచంద్రులు లేరే! మనలవెనువెంటఁ దిరుగుచు సదా మనజీవితములకు గడియలు లెక్కించువిధి కర్మసూత్రము మనలను వెనుకనుండి నెక్కిరించుటలేదే? దశదిక్కులును, దశవదనములతో, నోదశవదనా! పాపకార్యంబులం బరికింపవే? నీయంతరాత్మ చిటుకు చిటుకున, నిన్ను బాధించి శోధింపదే? దానవేంద్రా! నీప్రయత్నము మానుము.

రావ.—మారీచా! ఏమిది? వింతగామాటలాడితివి? నీవింత వాడింతువని, సుంతైన నెఱుంగనే? ఎంత వెఱ్ఱివాఁడవు? నన్ను యముఁడు శిక్షించువాఁడా? యమునిఁబట్టి శిక్షించి ప్రాణావశిష్టునిఁ జేసినమాట మఱచితివే;

గీ. అతిభయంకర బాణబా । ణాసనముల
యమునిగడగడలాడించి । యమరకోటి
కాందిశీకులఁజేసిన । ఘనచరిత్ర
మానసంబున మారీచ । మఱచినావా?

ఐనను, మారీచా! నాపాపపుణ్యచరిత్రలను నీవిప్పుడు తలపెట్టఁదగదు.

మా.—రావణా! ఈదుష్కార్యమున నేనునీకెప్పుడు సహాయుఁడనగుదునో, తత్పాపములును సమానముగ నాయవియేకదా! ఇటు రామునిచేతనో, అటుయమునిచేతనో, నాకు శిక్ష తప్పదుగదా!

రావ.—మారీచా! నీవిటు రామునివలనను శిక్షనందవలదు; అటు యమునివలనను శిక్షనందవలదు.

మారీ.—రావణా! ఈదుష్కార్యమున నయిత మట్టినిరపాయోపాయము గలదా?

రావ.—కలదు; వినుము. కాంతలకు వనములందుండు మృగాదులపై నాసక్తివిశేషముగ నుండును గావున, నీవొక హేమకురంగాకృతిందాల్చి సీతకుభ్రమఁగొల్పుము. రాముఁడు దానింబట్టఁదలంచిన నదృశ్యుఁడవుగమ్ము. ఈలోపల నేను జానకి నపహరింతును.

మారీ.—వెఱ్ఱివాఁడా! రాముఁడు చనినచో, సీతారాములను కంటికి రెప్పవలెఁగాచులక్ష్మణుఁడు లేఁడా?

రావ.—దానికొక కపటముం బన్నుము. అదృశ్యమగునప్పుడు సీతాలక్ష్మణా యనికేకలిడుము. అదివిని లక్ష్మణుఁడు సీతనువిడిచి రామసహాయమున కరుగును.

మారీ.—అదృశ్యమగునప్పుడు గాదు; హతమగునప్పుడనుము. హరహరా! రావణా! నీకెన్నికపటోపాయములు. ఎన్ని మాయోపాయములు. ఇవియన్నియు నాత్మనాశనమునకే సుమా! రామమూర్తి నన్ను జీవములతో విడిచినఁగదా, నాకు రామునిచేతను, యమునిచేతను, దండనము లేకుండుట? సీతాపహరణమునకు మూలకారణుండనగు నాకు తత్పాపము గలుగదని ధర్మశాస్త్ర ముపదేశించుచుంటివా? రావణా! కాంతానురాగము తుదకు నిన్నిట్టిమూఢునిఁగావించెనా? శ్రీరాముఁడాదినారాయణుఁడని యింకనైన గ్రహింపంజాలకుంటివా! అతనితో వైరముం బెట్టుకొనిన దైత్యదానవు లనేకులు తొల్లి నిహతులగుటైన నూహింపవా? తిరిగి నీతలగోకుకొనుటకుసైత మీకొడవలియే దొరకినదా? రావణా! సీతనుబట్టితెచ్చితివేని నీకునాశనముతప్పదు; నీలంకకు నాశనము తప్పదు; ఐనను రాముఁడు నీకేమివిరోధ మొనరించినాఁడు? సీత యేమిచేసినది?

రావ.—ఛీ! మూఢుఁడా! రాముఁడు చేసినయపకారము నేనీవు గుర్తింపఁజాలకుంటివా! నాముద్దుచెల్లెలిముక్కుగోసినవానిని ముద్దుబెట్టుకొమ్మంటివా? ఆడుపడుచు నవమానించినవాని నాదరింపుమంటివా? ఛీ! పౌరుషహీనుఁడా! దానవకులకళంకా! ధర్మవేత్తపోలిక నాకుపన్యాసము లీయవచ్చితివా! నాకు సేవచేయవలసిన యధముఁడవు. నన్ను దూషింతువా? నీకు రామబాధయైనసరే, యమబాధయైనసరే, మఱేబాధయైనసరే, నీవుదండకారణ్యమున కేగకతప్పదు; నేనాదేశించిన కార్యమొనరింపక తప్పదు; నీవిందులకు మాఱాడితివేని యీఖడ్గముచే నీశిరస్సు ఖండించెదను.

(కత్తినెత్తును.)

మారీ.—రావణా! కత్తినెత్తినంతనే గడగడవణకి నీపాదములఁబడుదుననుకొంటివా? అనుభవింపఁదగిన సమస్తభోగముల ననుభవించి

తిని. పెద్దవాఁడనగు నాపై కత్తి నెత్తరా ధనుస్సు బుద్ధి నీకే లేనపుడు నేనే నీకత్తి కెజంకుదునా! నాకింక నీభోగములపై నాశ లేదు. ఈరవంతగాలి యెప్పుడైనఁ బోవలసినదే! పాపకార్యావలంబనుఁడవగు నీకనుభవము తప్పదు; నీవినాశనమున కీశూర్పనఖయే మూలమనుకొమ్ము. ఇంట నుండదగిన పొలంతి తగుదునని దేశములవెంట దిరిగి మగవారితో సరసములాడుట దోషమని దానిచెప్పనఁగొట్టక నీచపాపకార్యములకు బాలుపడిన నిన్ను నేనేమందును. అనుభవింపుము. సర్వపాపములకు ఫలమనుభవింపుము. రాముఁడే పుత్త్రమిత్రకళత్రములతో నిన్ను వధించును లెమ్ము. తుదవేళకైన నాపలుకులు జ్ఞప్తికివచ్చును; పాపాత్ముఁడవగు నీచేత నేఁ జావనేల? నాకెట్లును మరణము తప్పదు; ఆరామమూర్తి బాణమున నేచచ్చి స్వర్గమునందెదను. రావణా! పోయెదను; నేను నిన్నిఁకఁ జూడఁజాలను.

(ఇద్దఱునిష్క్రమింతురు.)

చతుర్థదృశ్యము-పర్ణశాల.

(సీతారామలక్ష్మణులాసీనులైయుండఁగా)

లేడి-ప్రవేశించును

సీత—నాథా! బంగారంపుశరీరవర్ణముతో చెంగుచెంగున నెగురు నాకురంగము దిలకింపుఁడు; దానిని ప్రాణములతో నాకు దెచ్చి యిచ్చిన నాడుకొందునుగదా!

రాము—ప్రాణేశ్వరీ! దీనికింత వేడవలయునే? రామబాణమున కొక కురంగము ఘనమా? ఇప్పుడే తెచ్చియిచ్చెదను. సెలవుము—

(పోఁబోవును.)

లక్ష్మ—అన్నయ్యా! క్షమింపవలయును.

రాము—తమ్ముఁడా! ఎందుచేత?

లక్ష్మ—తమగమనమునకు నే నవరోధముఁగలిగింపఁ దలంచుకొన్నందులకు.

రాము—సౌమిత్రీ! ఇది యే మంత పెద్దవిషయము?

గీ. వనములం దనఁజరియించు మనకు లేళ్ళు
గన్పడుటవింతయే? దాని కాంతవేడ
నేను దేఁజను టబ్రమే? దీనికింత
గా క్షమాపణమేల ని ర్గమనమేల?

సీత—ఏమిది? లక్ష్మణా! శకునపక్షివలె నిలచితివి? బంగారు లేడి కడుదూరమరిగెఁగదా?

లక్ష్మ—అమ్మా! మన్నింపుము; నేను శకునపక్షినగుట నిజమే! అగ్రజా! లేడియేమి బంగారువన్నె గలదగుటయేమి? జీవములతో నుండుటయేమి? మహాభయంకరరాక్షసాకులమగు నీవనమున, మనము తప్పక మోసగింపఁబడితిమి. కామమోహితయై వచ్చినరక్కసి ముక్కు చెవులఁగోసి పంపినతరువాత, దానిసోదరులు ఖరదూషణులు మనపై కెత్తివచ్చి యీపంచవటీతీరమున, మొన్నగదా వధింపఁబడిరి. ఇదియు రాక్షసమాయ యని తోఁచుటలేదా?

సీత—ఆహాహా! ఏమివిపరీతసిద్ధాంతము నుపపాదించితివోయి మరదీ! నీనీడఁజూచుకొని నీవే బెదరెదవేమి? రక్కసులు శౌర్యమునమన పైకివచ్చెదరుగాని, యీవిధముగ లేళ్లయి కోళ్లయి వచ్చెదరా? రేపీ చెట్లన్నియు రాక్షసరూపములే యందువుగాఁబోలును?

లక్ష్మ—అమ్మా! దాసునితప్పు క్షమింపుము;

రాము—తమ్ముఁడా! భయము లేదు; రాక్షసుఁడేయయినను భీతిల్లవలసినపనియేమి రామబాణములచవిని? ఖరదూషణులతోపాటుగా చూడఁగలఁడు; నీవు శ్రద్ధతో జానకి నరయుము.

లక్ష్మ—భాగ్యము; తమరు జాగ్రత్తగఁ జూడవలయును.

రాము—అట్లే చేసెదను; నీవుమాత్రము జానకిని వీడవలదు.

లక్ష్మ—భాగ్యము.

రాము—(ప్రస్థా)

సీత—లక్ష్మణా! ఆ లేడియందమెంతని వర్ణించినను ముచ్చట గనే యుండునుసుమా?

గీ. తనువు బంగారుపూతపూసిన విధమున
నింపెసంగఁగ, దానిపై కెంపులట్లు
చుక్కలటనట శోభిల్లఁ జూడచోద్య
మైనహరిణంబు క్షణములో నవలదాఁటె.

(తెరలో)

హాసౌమిత్రీ! హాసీతా!

సీత—ఆ! ఆ! ఏమిది? సౌమిత్రీ! అది మాయన్నగారికంఠ స్వరముకాదా?

లక్ష్మ—అటులనే యున్నదమ్మా!

సీత—అయ్యో! అటులనే యని నిలువఁబడెద వేమి; వెళ్లు. బాణములు పొదిలోనుండితీయుము; విల్లెక్కు బెట్టుము.

లక్ష్మ—అమ్మా! క్షమింపవలయు; అన్నగారియానతి మిమ్ములను వీడవలదని—మీదగ్గఱ మేమిద్దరము లేనిసమయమున, నేదైన నపాయము సంభవించిన నెట్లు?

సీత—అయ్యో! ఇంకను స్తంభమువలె కదలకుంటివేమి? శ్రీరంగనీతులకు నీకిదియా సమయము! నీకపాయమా? —నాథునకే యపాయము రానైయుండ నన్నడిగినవారెవ్వరు? ఆవలమనము బ్రదికి యెందులకు? అయ్యయ్యో! అడవిలో నాథున కేయపాయమువచ్చెనో

గదా! లక్ష్మణా! నిన్ను బ్రతిమాలుకొందును. నీకు నమస్కరింతును వెళ్ళు—తండ్రీ! వెళ్ళు—

లక్ష్మ—హరిహరీ! హరిహరీ! ఎంతమాటతల్లీ! జగద్భద్రకరుం డగు రామభద్రునకు కీడేమి, నాతోడేమి?

సీత—అట్లయిన నది మాయన్నగారిస్వరమే కాదందువా?

లక్ష్మ—కాదు, తల్లీ! కాదు—అది దానవుని కేక! మనలను మోసగింపఁబన్నిన పన్నుగడ.

సీత—ఛీ! ఛీ!—అసందర్భమున నమ్మఁదగనిమాటల నాడెద వేమి? నీకడుపులో నేమైన మాపై దురుద్దేశముగలదా? ఆమాటయ యినఁజెప్పుము! నేనైనఁ బోయి, నా నాథుని తుదసారిచూతును.

లక్ష్మ—హా హా! నిర్భరము; తల్లీ! అశ్లీలము లెందులకు?

సీత—కాక, జరుగుచున్న కార్యము లేమి? పోనిమ్ము నన్ను పోనిమ్ము;

లక్ష్మ—క్షమింపుము. తల్లీ! నిన్నొంటిగా నీవనమున, వదలుటకుఁ గాని, నేను వెడలుటకుఁగాని రామాజ్ఞ లేదు.

సీత—హాహా! ఏమిది! తుదసారి నేను నానాథునిఁగూడ చూచుకొనలేనా? దానికిని నీబంధనమేనా? తులువా! లక్ష్మణా! నీ దుర్బుద్ధిని గ్రహింపఁజాలక చెడితినిగదరా!

ఛీ! ఛీ! చాలు!—నీ కల్లవినయములను నేటితోఁ దెలిసికొంటిని! అన్నగారియవసానకాలమున గరిటెడుగోదావరీతీర్థమునైన గొంతులోఁ బోయఁదలంపవు; సరిగదా, నన్నుపోయనీయవా? భరతుని ప్రోత్సాహమున, నాలుమగలనెడఁబాపు వనమునకువచ్చితివా? అంతఃపురమును వదలుకొంటిమే; రాజ్యమును విడిచితిమే. సౌఖ్యము

లన్నిటిని వీడితిమే? ప్రాణములు దప్ప మరేమియు లేవే! మేము నీకును భరతునకును నేమిద్రోహము చేసితిమి? మమ్ముచంపి మీ నెత్తి నేమి కట్టుకొందురు? ఓ బంధుఘాతుకుఁడా! పాపాత్ముఁడా!

లక్ష్మ — రామ రామ రామా ఎంతెంతమాటలను వినుటకు బ్రతికియుంటిని! శ్రీరామచంద్రా!

సీ. చావనై యున్నట్టి । జనకుని నెడబాసి
జనయిత్రులనుఁ బాసి । సతినిఁ బాసి
గురుజనంబుల వీడి, । కోమలతనుసుఖం
బును వీడి సాకేత । పురము వీడి
నాదైవమును నీవె । భూదైవతుఁడవు నీవె
తండ్రివి నీవె నా । తల్లి నీవె
యనుచు నిర్వ్యాజలా । హారంబులను రోసి
తమపదదాస్యమే । ధర్మమంచు
చేతనైనట్లు మీసేవ । జేసికొనుచు
దినములను బుచ్చుచుంటి నా । దినవిభుండె
యిందులకు సాక్షి; మీమనంబె యొక్కసాక్షి!
వన్యమైన చరాచర । ప్రతతి సాక్షి.

అమ్మా! అమ్మా! నే దుర్మార్గుఁడగాను; మీ పాదకైంకర్యతత్పరుండను. స్వప్నమందైన సందేహింపఁదగదు. అనవసరాందోళనము మానుఁడు. రామచంద్రమూర్తిదర్శన మిప్పుడే యగును.

గీ. ఎద గలుమగంధలేశంబు । నెఱుఁగనమ్మ
తల్లిరో! నీదు చరణప । ద్మములతోడు
మాన్యగురువసిష్ఠాంఘ్రిప । ద్మములతోడు
తండ్రియగు రామపాదప । ద్మములతోడు.

సీత — అబ్బ! ప్రమాణమే చేసితివా! తలయెత్తి నావంక చూచి మాటాడవేమి?

లక్ష్మ — అమ్మా! సర్వదా మీపాదాంగుష్ఠదర్శనమునకు దప్ప నాకంతకన్న స్వార్తత యేది?

సీత — నీవు నామొగమేల చూతువు? దొంగనిర్భయముగ మాటలాడఁగలఁడా? నీయన్న రాక్షసులచేఁ గడతేర నాతోఁ గులుకవలయునని తలంచుచుంటివేమో కాని, పాపచింతనుఁడవగు నీవు నాదరికి వచ్చినప్పటికి, పాదాదిశిరఃపర్యంత మొక్కమారుగ భగ్గున మండిపోవుదువు.

లక్ష్మ — రామా — రామా — రామా — ఇఁక చావఁదగిందే! వినఁదగినమాటలు సంపూర్ణములైనవి. శ్రీరామచంద్రుని యాజ్ఞ నతిక్రమించి — నాచావునకైన సమ్మతించెదనుగాని, యీమాటలు విని చావఁజాల! అమ్మా! ఇప్పుడే పోవుదును. అమోఘవచస్ఫూర్తియగు శ్రీరామచంద్రమూర్తి మనయెడబాటును శూర్పనఖాభంగమునాడు సూచించియే యున్నాఁడు. నేను మిమ్ము బాసినతరువాత మీకు మహాపదలు తప్పవు, తప్పవు. తల్లీ! నీనొసట కష్టములను విధిలిఖించియుండ, నీవేమిచేయుదువు? అయినను, తల్లీ! జాగ్రత్త! దుష్టదానవుండెవ్వఁడైన దరియవచ్చిన గీటుదాటకుము. (గీయును)

సీ. నీయింటికోడలీ । నిఖిలమాతను సీతఁ
బాలింపవయ్య! భా । స్వంతమూర్తి!
అల్లుఁడా గతిమృషా । హరిణంబు గొనితేర
జనియె కూతును గాచు । కొనుము! ధరణి!
చెడుగు రాకుండ నా । శీర్వాదశతకంబు
గురియఁజూడరె కుల । గురువులార!

యిడుములుదొలగించి । యీసాధ్విఁగావరే,
రఘువంశ దేవతా । రాజులార!
భూతపంచకంబ । పుణ్యస్వరూప నీ
సతినిబ్రోవమీకు । సమయమిదియె
రామదార! రామ । రాజేంద్రసతి యీమె,
రాక్షసారి! రామ । రక్ష యీమె.

తల్లీ! జానకీ! ఏమిపాపమో కాని నేనేగిన వెనుక మీకు మహోపద్రవ మగునని తోఁచుచున్నది. తోఁచినవినియోగమేమి? కర్మము, ముక్కునకు నన్ను త్రాడువైచి లాగుకొనిపోవుచున్నది! ప్రారబ్ధమున కార్యములు జరుగును గాని మనప్రయత్నములు సున్న; అమ్మా! సెలవు. దయయుంచుము; తిరిగి దర్శనమెన్నటికోగదా! తల్లీ! భద్రము భద్రము భద్రము. ఈయడవి మాయాశీలబహుభుజపరాక్రమాన్వితము. జాగ్రత్త-జాగ్రత్త-జాగ్రత్త;

(ప్రస్థానము.)

సీత—ఏమి? లక్ష్మణుఁడిట్లాడె నేమి చెపుమా! రాక్షసమాయల నెఱింగియే యిట్లనెనేమో? నేనాతని మనసెంత నొప్పించితిని? పాపము.

[మాయరావణుఁడు—ప్ర!]

రావ—భవతి! భిక్షాం దేహి! భవతి భిక్షాం దేహి!

సీత—బ్రాహ్మణోత్తమ! మీరెవ్వరు?

రావ—(స్వ) రావణుఁడనని చెప్పక మారుపేరు చెప్పుకొనుట లోపమే కాని కాలము ననుసరించి తప్పులేదు. (ప్రకా) సీతా! నీపతి రామచంద్రునికడనుండి.

సీత—మహాత్మా! మమ్ములను మీరేమెఱుంగుదురు?

రావ—మునులు దివ్యదృష్టిచే సర్వవేదులని యెఱుంగవా! నీభర్త మారీచగదచే మూర్ఛిల్లియున్నాఁడు.

సీత—(ఆందోళనమున) ఆఁ! ఆఁ! ఏమి? మహాత్మా! ఏమి?—

రావ—ఆందోళనపడకుము! మామంత్రశక్తిచే నాయుపద్రవము దాటినది; కాని మరొకటి కాచుకొనియున్నది; దానినిఁ దప్పింప వచ్చితిని.

సీత—మహాత్మా! మీకుఁ గడుపుణ్యముండును. ఆయుపద్రవమేమో తెలుపుఁడు.

రావ—రావణుఁడు నిన్ను సంహరింప నిచ్చటికివచ్చి యీసమీపవృక్షములలో దాగియున్నాఁడు.

సీత—(భయముతో) అమ్మయ్యో! ఏఁడి? ఏఁడి?

రావ—తొందరపడకు నామంత్రశక్తిచే నారావణుని నీయెదుట భస్మము చేసెదను. ఇటురమ్ము.

సీత—భాగ్యము స్వామీ! (లక్ష్మణునిగీటుదాటును.)

రావ—(తన) ఇప్పటికి గీటుదాటినది! (ప్ర) సీతా! నీవు రెండుకన్నులుమూసి రావణాగమనముం బ్రతీక్షించుచుండుము.

సీత—చిత్తము (కన్నులుమూసికొనును.)

రావ—(తన) ఇంక నాకీవేషమేల? నిజరూపముందాల్చి యీసీతం గొనిపోయెదఁగాక! (నిజరూపము దాల్చి) సీతా! కన్నులు తెరువుము.

సీత—(భయపడి) అమ్మయ్యో! పదితలలు ఇరువది చేతులుగల వీడే రావణుఁడు రామా-రామా-రామా-(మూర్ఛిల్లును)

రావ—ఈమెనుఁగొనిపోవ నిదే సమయము. రంభాశాపముచే నిష్టములేని కాంతనంటితినేని మరణింతును. కావున నీమెను భూమితో పెల్లగించి రథమున నిడుకొనిపోయెదను.

(ఎత్తుచుండును.)

[తెరవ్రాలును]

పంచమదృశ్యము.

(రాముఁడు వనమార్గమున ప్ర॥)

రాము—

ఏమి ! ఆశ్చర్యము ! హేమకురంగమై నన్ను భ్రమపెట్టిన యాదానవుండు, మరణించు వేళ, "హాలక్ష్మణా ! హాసీతా !" యని కేకవైచెనేమి ?—ఇది యేదియో మాయవలెఁ దోఁచుచున్నది ! ఐనను లక్ష్మణుఁడు, ధనుష్పాణియై జానకినిఁ గాచియున్నంతవఱకు కేయపాయమునుఁ గలుగదు—

(లక్ష్మణుఁడు ప్ర॥)

లక్ష్మ—(ఆత్రమున) సోదరా ! సోదరా ! నిరపాయులుగ నుంటిరిగదా ? మహాప్రభూ !—

రాము—లక్ష్మణా ! ఏమిది ! పర్ణశాలలో జానకి నొంటరిగ విడిచి రావచ్చునే ! ఎంత తెలివిమాలిన పనిజేసితివి ?

లక్ష్మ—మహాప్రభూ ! క్షమింపవలయును ! "హా! లక్ష్మణా ! సీతా !" యను నొక యాక్రందనధ్వని వినంబడ నది శ్రీరామకంఠస్వరము కాదనియు దానవమాయయనియు, నేనెంత చెప్పినను వినక జానకీదేవి నన్ను నిష్ఠురములాడి వినరానిపలుకులు పలికిన, చేయునది లేక, తమపాలికి వచ్చితిని.

రాము—అయ్యయ్యో ! మనము జానకి నొంటరిగవిడిచి, తిరుగఁదగిన ప్రదేశము కాదే యిది ! లక్ష్మణా! శీఘ్రముగ పర్ణశాల కరుగుదము రమ్ము—

లక్ష్మ—మహాప్రభూ! చిత్తము—(ఇద్దఱు నిష్క్ర॥)

(తెర లేవఁగ, శూన్యమగు పర్ణశాలకనఁబడును.

రాము—లక్ష్మణా ! ఏమిది ? చూఁడు ! పర్ణశాల శూన్యమై కనఁబడుచున్నది !—

లక్ష్మ—మహాప్రభూ! ద్వారము తెరువబడియే యున్నది. పర్ణశాలలో వధూనిక లేదు. సమీపవృక్షపార్శ్వముల కరిగెనేమో—

రాము—ఏమి ? పర్ణశాలలో జానకి లేదా ! నాబహిఃప్రాణము లేదా ! నాజీవనాధారము లేదా ? నాబంగరుబొమ్మ లేదా ?— జానకీ—జానకీ—జానకీ—ఎందుఁబోయితివి ?

లక్ష్మ—అమ్మా ! సీతమ్మతల్లీ ! ఎందుఁ బోయితివమ్మా మాయమ్మ !—ఎందుఁబోయితివమ్మా !!—

రాము—హా ! లక్ష్మణా ! సీత పలుకదు. సీత మాటాడదు. సీత ప్రత్యుత్తరమీయదు. సీత వదలెనా నన్ను? నాభాగ్యరాశి వీడెనా నన్ను ? నాసంపూర్ణచంద్రబింబము చాటయ్యెనా నాకు ? నాజీవనజీవనము నమసెనా నేడు ? హాసీత ! సీత !! సీత !!!

(మూర్ఛిల్లును.)

లక్ష్మ—అమ్మా! జనకపుత్రీ! అమ్మా ! విమలగాత్రీ! మమ్ము నిర్భాగ్యులను జేసి యెందుఁ బోయితివి తల్లీ ! ఇది రాక్షసమాయ యని పలికిన వినక యెంత దెచ్చితివమ్మా !

రాము—(లేచి)

సీ. ఓపూర్ణచంద్రాస్య ! యోసింహమధ్య, యో
హా ! జానకీ ! యెట నుంటివోకద!
ఓకంజనిభనేత్ర ! యోహేమగాత్రి ! యో
హా ! జానకీ ! యెట నుంటివోకద !
ఓమంజులాలక యోశోభనాంక యో
హా! జానకీ! యెట నుంటివోకద
ఓమోహనాకార ! యోమహోదార ! యో
హా ! జానకీ ! యెట నుంటివోకదా !

గృహమును, పురంబు, రాజ్యంబు నెల్ల విడచి,
రాజ్యలక్ష్మితో, మదనసామ్రాజ్యలక్ష్మి,
నీవునైతము వీడ నింకేటిబ్రదుకు ?
సీత ! సీత ! సీతా ! సీత ! సీత ! సీత !!

(మూర్ఛిల్లును.)

లక్ష్మ—ఆహా ! రామచంద్రమూర్తి మూర్ఛిల్లినాఁడు ! ఎంత దారుణము జరిగినది ? ఎంత మహావిపత్తు సంభవించినది ? కట కటా ! దీనికంతకు నేనే కారణముగదా ? ఈయప్రతిష్ఠకే యేడ్వనా ?—జానకీదేవి పోయినందులకే పొగులనా ? రామచంద్రమూర్తి దురవస్థకే దురపిల్లనా ?

రామ—లక్ష్మణా ! లక్ష్మణా ! జానకియేది ? జానకియేది ?

లక్ష్మ—మహాప్రభూ ! ఇంకెక్కడి జానకీదేవి ?

రాము—హా ! భూగర్భోద్భవా ! జానకీ ! నీవిక లేవా? నాజీవనములలోని జీవనమగు నీవిఁక లేవా ! ఎందఱు మహారాజులు—ఎందఱెందఱు సార్వభౌములు నిన్నువరింపవచ్చినను శివధనుర్వ్యాజమున వారినందఱను సరకుసేయక, నన్నే వరియించి, నావెనువెంట మహారణ్యములకు వచ్చుటకు మహానందమునంది, తుదకసమర్థుండనగు నావలన ననుభవించిన సౌఖ్యమియ్యదియా ? పదుమూడేండ్లు వనములలో రాలనక, కొండలనక, ముండ్లనక, త్రిప్పి నిన్నలయించిన నాపాపంబునకుఁ బ్రతిఫలమాయిది ? సాధ్వీమణీ ! నాయపరాధంబున కేదియేని శిక్షావిధిని నిర్ణయింపక నన్నుఁ బాసిపోవ సంకల్పించితివా ! కల్ల—కల్ల—నీవట్లు నన్ను కలనైనఁ బాసిపోఁగలవా? ఈవనజంతుసంతానము లేమైన నినుఁ దమపొట్టనుఁ బెట్టుకొనియుండును. అయ్యయ్యో ! ఒకరక్తపుచుక్కయైన నేలపైఁ బడకుండ నిను వనమృగములెటు లాహరించు ?... కాదు. కాదు. ఏదియో భూతము

నిను మ్రింగియుండవలయును ; కాదేని, యెవ్వఁడైన దుష్టరాక్షసుండు నిన్నాకాశమార్గమునఁ గొనిపోయియుండును !—ఓగగనమా ! ఓభూదేవీ ! ఓమహాగహనభూరుహములారా ! మీకీసందేహము దీర్పుఁడు. జానకి పోబడి నెఱింగియున్న నాకు రవంత తెలియఁ జేయరాదా ! మీకందఱకు నేనేమి యపకారము చేసితిని ! అదిగో ! జానకి పిలుచుచున్నది. లక్ష్మణా ! విను. విను. అది మీవధూనిక కంఠస్వరము కాదా !—కాదా ?—కోకిలయా ! హా ! హతాశుఁడ—(నిదానముగ చూచుచు) సీతా ! సీతా ! బహిఃప్రాణమా ! వచ్చితివా ఎంత భ్రమపడితిని !—ఎంత భ్రమపడితిని !—నీకంఠస్వరము నింతలో మరచితినా ! నాబుద్ధి పాడుగాను—కోకిలకూత లనుకొంటిని. నాతో పరిహాసములాడుచుంటివా !—ఆఁ !—ఆఁ !—అపొదలచాటున దాగకు హాహాహాహాహా ! సీత ! నాకు తెలిసిపోయినది! నీవు తో దాగుడుమూతలాడుచున్నావు ! నన్ను వెఱ్ఱివానినిగాఁ జేయఁ జూచుచున్నావు ! కాని, నేను నీవియోగమును భరింపలేను. నీకొఱకెంత దుఃఖపడితినో చెప్పలేను......అయ్యయ్యో ! సీతయేది ? లేదు. వచ్చినట్లు వచ్చి యెక్కడకుఁ బోయినది ? నాసీత నన్ను విడనాడి పోయినది —లక్ష్మణా ! ఇదియంతయు దానవమాయగాదుగదా ? దానవుడు-దానవుఁడా !—దానవమాయా పరిచ్ఛేదయ దివ్యబాణబాణాసనములివిగో—అరే దానవహతకా! లక్ష్మణా! ధనుస్సు! ధనుస్సు! దానవసంహారము. జానకీ—(మూర్ఛిల్లును)

షష్ఠదృశ్యము.

(ప్ర. రావణుడు—సీత.)

ఓపాపకర్ముఁడా ! దశగ్రీవా ! కులకళంకుఁడవగు నీజననమునకు, నీపితృదేవతలును, బ్రహ్మాదులును, సంతాపమందుచు, వేడికన్నీళ్లు విడుచుచున్నారు ! రంభశాపముననైన నీకీదుర్బుద్ధి వదలినదిగాదే!

మిరా చెనటీ ! పతియే దైవమని నమ్ము సాధ్వీమతల్లుల నెందఱినో, చెఱబట్టి తెచ్చి పాపాకరమగు లంకాపురమునకుంచి, దుశ్చరితుఁడవైనది చాలదే ! నీకింకను మానినీభోగతృష్ణ విడువలేదా ! దుర్మతీ ! బ్రహ్మ వంశోద్భవుండ వయ్యు రాక్షసకర్మావలంబనుఁడ వైనకతమున నీమొగమున పిశాచములు తాండవించుచున్నవి ! పాపములు నగా నీపరిసరములఁ బ్రాకులాడుచున్నవి ! నిన్ను వీక్షించిన దురితము! పాపము!

రావ—సీతా ! నిరర్థకమగు వాగ్వ్యయమువలన నేలాభమును లేదు ! పతినిఁ బాసినప్పుడే—నీ గతియుఁ బాసినది. నీ కిప్పుడీ రావణుఁడే గతి! ఇట్టిప్రాపకము నేల వదలుకొందువు? సముద్రముద్రితమగు లంకాద్వీపమునకు నరుఁడగు నీపతి యొక్కఁడు కదలివచ్చి, నిన్ను విడిపించువాఁడా ? ఎంతవెఱ్ఱిభ్రాంతిని వహించుచుంటివి ? తెలివితక్కువ కేకలు వేయక నడువుము. నడువుము.

సీత—ఛీ—ఛీ—తులువా! నీవు నాకు గతియగుదువటరా ? జగదానంద సాంద్రుఁడగు శ్రీరామచంద్రుఁడుండ నిఖిలదనుజగర్వనివర్తియగు శ్రీరామమూర్తియుండ—

రావ "ఉండ—" యనుమాట యేమి ? దశగ్రీవుఁడు నిజము గాదలచినచో నాతఁడు లేకపోవుటొక లిప్తప్రాయము కాదే ? మగవాఁడయ్యు పరశురామునకోడి గాజులుదొడిగించుకొనిన యాడుదియగు తండ్రి బ్రతికియుండఁగనే యాడుదానిమూలమున రాజ్యమునుండి గెంటింపఁబడి యడవులలో చెట్టు పుట్టయనక దిరుగుచు నాకలములుదిను పశుసమానుఁడగు రాముఁడా ! విజితానేకనిర్జరలోకభీషణుండగు రావణుని గెలుచుట. రామున్ని నీ కరవాలమున కెర గావించెద. నిన్ను గామించెద నాకరపంజరంబున నిన్ను గౌఁగిలించెద. నీకన మానవైభవములు సమర్పించెద. నిన్ను మన్మథక్రీడల దేలించెద.

సీత—ఛీ! దుర్మతీ! దూరముగా నుండుము; దరియ రాకుము. రామదూషణ మొనరించిన నీనాలుక వేయిచీలికలగునురా పాపాత్మా! సాధ్వులఁబట్టి తెచ్చిన నీకు చావు శీఘ్రముగ రాక యుండునా? రాక్షసలోకభయంకరమూర్తియగు- శ్రీరామచంద్రమూర్తి, తనతీవ్రనారాచపరంపరలచే నీపదితలలు నిరువదిచేతులు ధూళిలో దొరలాడునట్లు సంహరింపకుండునా ! నీనెలతలు గాజులు పెళపెళబ్రద్దలుగొట్టుకొని మంగళసూత్రములను పుటపుటపుటపుట దెంపుకొని తలలువిరియబోసుకొని నదీతీరములకు బరువెత్తకుందురా? పుత్త్రులుఁ యజ్ఞోపవీతముల నపసవ్యములుగవైచుకొని నిప్పుకుండలతో శ్మశానముల కేగకుందురా! నీశ్మశానమునందలి కాష్ఠములమీది పొగయవ్యాహతముగ నవిచ్ఛిన్నముగ నాకాశమున కెగయ పాపాత్ముఁడగు రావణుఁడు చచ్చెనని దేవతలానందముతో పుష్పవర్షముంగురియకుందురా! పాపీ ! నరకమున రౌరవాదిబాధల నందునప్పుడైన పూర్వజ్ఞానము గల్గి యలోమని యేడ్వకుందువా ?

రావ—ఆ-చండాలినీ! ఏమంటివి-నామరణము నేసంకల్పించితివా? నాచావుమాటలనాడుచుంటివా-నేను చావవలసియే వచ్చినచో నిన్ను బిగ్గగౌఁగిలించి నీమానభంగము జేసియే చచ్చెదను. నిలువుము నిలువుము.

[కౌఁగిలింపఁబోవును]

సీత—ఓరి కౄరకర్మా ! కులద్రోహీ! మానినీమానభంగమహాపాతకవర్తీ! దుర్మార్గచక్రవర్తీ! నేను నీలంకావినాశనమునకును నీమరణమునకును సకలరాక్షససంహారమునకును భూగర్భమున జన్మించిన యాదిమహాశక్తిని. రావణవినాశనకాలకాళికామూర్తినగు నాపై దూసిన నీకత్తిపటాపంచలగుఁగాక! నన్ను గౌఁగిలింపఁదలఁచిన నీకరములిరువదియు నన్నంటినయుత్తరక్షణముననే నీశిరములు సహస్రభిన్నము

లై కూలి కాలి నశించెదవుగాక. పాపాత్మా! నన్నులంకాపురమునకు గొని పోవుట మృత్యుదేవతను వెంటనిడుకొనిపోవుటని నమ్ముము. లంకాపురమునఁ జేరిన, నీరాక్షసులకు నాయొక్క స్వరూపమే కోటిపిశాచ రూపములనుధరించి రాక్షసుల వెంటసంచరించిసంహరించునుగాక. దురాత్మా! ఆదిశక్తియగుసీతతో నహంకారములాడిననీకిప్పుడే శాపమీయగలిగియు శ్రీరామమూర్తి చేతులలో నీమరణము లిఖింపఁబడియుండుట వలన మిన్నకుండవలసినదాననైతినిరా దురాత్మా!—

రావ—ఆ! పాపినీ—కోపినీ! ఊరకున్న కొలదియు గారులాడెదవే! నిన్నిప్పుడే పరిమార్చెదను.

[కత్తిదూయును]

సీత—హా ప్రాణేశ్వరా! రక్షింపుము! నన్నుగావ నిది గదా సమయము!

[జటాయువు ప్రవేశం]

జటా—రే లోకకంటకా! జగన్మాతయగుసీతాదేవి జీవనము నందలిపశుపక్షిక్రిమికీటకాదులును, చేతనాచేతనాది సమస్తపదార్థములును రక్షణములని యెఱుంగవే. దుర్మతి! ఈజటాయువు బారి నుండి తప్పించుకొని సీతకై ప్రయత్నింపుము.

రావ— (రెక్క విరుగ గొట్టును)

సీత—భర్తాగ్రేసరా! జటాయూ! రామదాసుఁడవగునీవు రామదర్శనమగుదనుక మృతిగలుగకుండు గాక! (తెరవ్రాలును)

సప్తమ దృశ్యము—రామలక్ష్మణులు ప్ర.

లక్ష్మ—మహాత్మా! మీయీదుఃఖమున కంతకును కారణము నేన యైతినిసుడీ !

రాము—తమ్ముఁడా! ఒకరోజు గాదు—రెండురోజులుగాదు పదునాలుగేడులు నిద్రాహారములను బరిత్యజించి, మాపరిచర్య చేయుచుంటివే! ఇప్పుడిట్లనుకొననేల?

లక్ష్మ—వైదేహిమాటలు విని యామెను విడిచి రాకుండిన యెడల నింత కర్మము మూనుగదుగదా!

రాము—అట్టిసంశయమునునీమనస్సుననుంచుకొన్న నాతోడే సుమా తమ్ముఁడా! ఏలనన,

సీ. దుష్టయామంధర । దుర్బోధనలువిన్న
తల్లిని దెగడనే । తల్లిగారి
మాటలాలించిన । మనతండ్రినందునే?
సుమశరు నుడి విన్న । శూర్పణఖను
దిట్టుదునే? దాని । తెగువమాటలువిన్న
రావణునందునే । రాక్షసేంద్రు
మాటలు చెవినిడ్డ । మారీచు నందునె
వానిమాటలువిన్న । వనిత నననె?

గీ. వనితమాటలువినియామె । వనిని విడచి
నట్టినిన్నింకఁదిట్టనే । తుట్టతుదకు
పాపవిధి పరిణత కేడ్వ । వలయుఁగాని
యొకరినాడిన దురితమే । యొందు లేదు.

లక్ష్మ—అన్నయ్యా! ఈరామాయణమంతయు నిటులే యున్నది. మీకథవలన నాడువారిమాటలను వినరాదనునీతి నేర్చుకొనవలయు నేమో తెలియకున్నది.

రాము—తమ్ముఁడా! అటులందువేమి ?

లక్ష్మ—సోదరా! మరియెట్టులనవలయును?—మంథరమాటలు కైక వినెను. కైకమాటలు తండ్రిగారు వినిరి; శూర్పణఖమాట

లు రావణుఁడు వినెను; వధూనిక మాటలు నేను వింటిని; ఆడువారిమాటలువినిన ఫలిత మీకాదా తమకనుభవించునది ;

రాము—అయ్యో ; వెఱ్ఱితమ్ముఁడా ; లోకమునందలియాడువారందఱు నట్లేయుందురా ; మీవదినె జానకవంటిప్రాణికిస్త్రీపురుషాదులలో దొరకునా? హా ; సీతా ! హా ! సీతా;

ఆ. పిల్లినోటి చిల్క పిట్టవిధంబున
వ్యాఘ్రనఖములందుహారిణమువలె
కోఁతి చేతఁ బడు ప్రసూనమాలవిధంబు
నారి ; యేదురాత్ముబారిఁబడెనో

మరియు—

ఆ. సరస నేను నిల్వఁ సౌమిత్రి యావల
నిలువ దనుజ పైనఁ బడఁగ రాగ
కాంత యంచు నన్నుఁ గౌఁగిలించిన గోల
వెటుల దనుజుతోడఁ నేగినావొ ?

లక్ష్మ—మహాపురుషా ; ఆశ్వాసిల్లవలయును.

రాము—హా ; జావకీ ; జానకీ !

(ధ్వని తెరలో)

హా! జానకీ దేవీ—జానకీదేవీ ;

రాము—(ఆశ్చర్యమున) జానకీ ; జానకీ ;

[ధ్వని]

హా ; జానకీదేవీ ; జానకీదేవీ ;

రాము—తమ్ముఁడా ; ధనుస్సు ; ధనుస్సు ;

లక్ష్మ—అన్నా ; ఎందులకు?

రాము—లక్ష్మణా ; సీతా యని మారీచుఁడు మిమ్ము భ్రమపెట్టినట్లే—మరల నెవ్వడో రక్కసుఁడు నేను జానకీ యని దుఃఖించుచుండ తిరిగి వెక్కిరించుచున్నాఁడు; వానికి ప్రాయశ్చిత్తము కావలయును;

లక్ష్మ—సోదరా ; ప్రతిధ్వనియైయుండును.

రాము—ప్రతిధ్వనియైనచో "జానకీ" యన్న—"జానకీ" యనవలయునుగాని, "జానకీ" యన్న జానకీదేవీ యనుటేల ?

లక్ష్మ—అట్లయిన నది వెక్కిరించుటమాత్రమెట్లగును?—జానకీదేవి యని గౌరవగర్భితముగ గనఁబడుట లేదా ?

రాము—అట్లయిన నెవరందువు ?

లక్ష్మ—వెదకుదము.

(ఇద్దఱు వెదకుదురు)

[జటాయువుపడి యుండును]

జటా—హా ; జానకీదేవీ; నీవరమున నాప్రాణములు నిలచెను. కాని, శ్రీరామమూర్తిదర్శనము లేకున్నదిగదా;—రామా—రామా రామా—

రాము—తమ్ముఁడా ! వింటివా ; ఓయార్తుఁడా ; నిర్భాగ్యుఁడగురాముఁడను నేనే ;

జటా—రామచంద్రా ; రామచంద్రా ; —నమస్కారము. నాకన్నులపండువయ్యె జననము సార్థకమయ్యె;

రాము—ఓపక్షిరాజమా ; నీవెవ్వఁడవు? ఇట్లేల పడి యుంటివి?

జటా—రామప్రభూ ; నేను జటాయువనువాఁడను తమపాదదాసుఁడను; లంకాధిపతియగుదురాత్ముఁడు రావణహతకుఁడు పూజ్యురాలగు జానకీదేవినిఁ గొనిపోవుచుండఁగా వానితోఁబోరాడితిని-ఆదురాత్ముఁడు నాఱెక్కలువిఱుగగొట్టిన ప్రాణావశిష్టుండనై దేవీవరలాభము

న మీకీవార్త నెఱిగించుటకు బ్రదికియుంటిని. ఇఁక నా జీవితములు నిలువవు. —నాకు విష్ణులోకప్రాప్తిగలుగునట్లు మీచే దహనము గావించి నావంశమునకు రామబంధునామము ననుగ్రహింపుఁడు.

రాము—రామబంధూ! పూజ్యుఁడవై—నా సతీమణికొఱకు పోరాడి రామకార్యమున జీవములు విడుచుచు, పుణ్యాత్ముఁడవైతివి; నీఋణ మీవిధముగఁ దీర్చుకొందును.

లక్ష్మ—ఈయనచేతిసంస్కారమును కన్నతండ్రియైన నోచలేదు. నీవు పూజ్యుఁడవు కావుననే, నిన్ను శ్రీరామచంద్రమూర్తి స్వయముగ దహనపరచుచున్నవాఁడు; నీకు పుణ్యగతులు కలుగును.

జటా—రామసౌమిత్రులారా! ధన్యుఁడను-ధన్యుఁడను- నాజీవితములు పోవుచున్నవి-రామా రామా రామా (ప్రాణములువిడుచును.)

శ్రీ

సుగ్రీవపట్టాభిషేకము.

చతుర్థాంకము

ప్రథమరంగము.

సుగ్రీవజాంబవంతులు ప్రవేశము

సుగ్రీ—తాతా! జాంబవంతా! మసకమసకగానున్న దిక్కులును తెల్లబారినవి. రాత్రియెల్ల చేసిన ప్రజాగరణముచేత కన్నులును, రాత్రికడచివతోడనే రాఁబోవుమరణభయముచేత మనస్సును, ఒకేవిధముగా మండుచున్నవి. ప్రాగ్దిశాతలమును, చక్కగాజూడుము! బారెడుపై కెగసిన వేగుచుక్కకు క్రిందుగాన్పించు నా వెలిమబ్బుచాయ,

సీ. ప్రాగ్దిశాంగన శిరోభాగంబు నందిడ్డ
కసమించుపట్టు మేల్ముసుకనంగ
దినరాజశైలూష దివ్యాగమమునకై
సురనాటకులుగూర్చు తెరయనంగ
కమలారిదుర్గతి గాంచి యనూరుండు
నవ్వినరదన విన్నాణమనఁగ
ఉదయోన్ముఖార్కమహోద్ధితమకుటస్థ
కమనీయనవరత్న కాంతి యనఁగ

గీ. హరిజగన్మిత్ర సందర్శ నాభిలాష
దివిజులిడుచున్న కుంద సం దీప్తియనగ
నెల్లయెడపూర్వదిశయందు వెల్లబారె
తెలివిచేకూర లోకంబు తెల్లవారె.

జాంబ—అవును నీవింక శీఘ్రముగ ఋశ్యమూకపర్వతము చేరవలయును.

సుగ్రీ—తాతా! మతంగమహర్షి యనుగ్రహముచే వాలికిని వానియనుచరులకును కల్గిన శాపమువలన నీపర్వతమునకు, వారు రాజాలకుండుటచేత నాకింతమాత్రమైన నిలువనీడదొరికినదిగాని లేనిచో నాయన్న వాలి నన్నిదివరకే హతమార్చియుండును.

జాంబ—ఇప్పుడు భయములేదు. కాని వానినిన్నటిప్రతిన దారుణముగానున్నది.

సుగ్రీ—పితామహా! అవును. వాడు నన్ను వధింతునని గడువు పెట్టినది నేడేకదా? నేడెట్లు గడచునోయని నామది తల్లడిల్లుచున్నది.

ఉ. పిన్నతనంబుగా ననిది పేర్కొనగూడనిదంచు నెంచకే
చిన్నదొసంగు పెద్దదిగ జేసియు నిల్వెడలించె వాలి నా
యన్న యనాథనైయిసుభయంబున జేరితి ఋశ్యమూకమున్
కన్నులు లేవె యీశునకు కల్గినగావగరాడె దీనునిన్.

(తెరలో)

రాకేమి? వచ్చుచున్నాను. అన్నయ్యా; వచ్చుచున్నాము?

జాంబ—శుభపరిణామము. శుభపరిణామము. సుగ్రీవరాజేంద్రా! నీకష్టములుకడముట్టినవి. నీయన్నయగు వాలినిజంపి సమస్తవానరసేనల కధినాథుడవై కిష్కింధాపురమున పట్టభద్రుండవు కాగలవు.

సుగ్రీవు—తాతా! ఆధ్వనియెక్కడిది. అది శాఖామృగకంఠస్వరము కాదే.

జాంబ—కాదు. సుక్షత్రియకుమారుల కంఠము. ఆముంగిటనున్న మఱ్ఱిచెట్టున కావల నూటిగా బరికింపుము.

సుగ్రీ—హా! చచ్చితి-చచ్చితి.

జాంబ—సుగ్రీవా! నిదానింపుము. భయములేదు.

సుగ్రీవు—తాతా! ఇంకేమి నిదానింపవలయును.

సీ. వీరులకెదలోన వెరపు బుట్టించెడు
గంభీరమగు ముఖ కాంతివారు
చెలువుగాగట్టిన శిఖిపింఛములలోన
వెలిమల్లెదండలు వెలయువారు
మోకాలిపైనున్న ముదుగువంచెలపైన
ధట్టీలు బిగియించి కట్టువారు
ఎకుభుజంబులనుండి జల దాకువరకును
వ్రేలుతూణంబుల వెలయువారు

గీ. పట్టుదల మోమునందు గన్పట్టువారు
విమలనీలాభ్రకనక వర్ణములవారు
బలముగలవారు క్షత్రియుల్, పడుచువారు
వాలిపంపున నను జంప వచ్చినారు.

జాంబ—సుగ్రీవా! ఊరకే భీతినందనేల? వారు వాలిపంపున నేల వచ్చెదరు. చంపదలచినవాడేని వాలియే నిన్ను చంపునుగాని, ప్రతాపశాలియగు వాలికి వారు పిరికోడేమి? నిదానముగ నాలోచించి పనిచేయుము. నాబుద్ధినిపరికించిచూడ వీరికి వాలితో నేమాత్రమును సంబంధమున్నట్లు తోచుటలేదు. అదిగాక తిన్నగా పరిశీలింపుము. వారేదో విచారమునమునిగియున్నట్లున్ను పెద్దయాతని చిన్నయాతనుసమాశ్వాసించుచున్నట్లును కనబడుటలేదా? కావున, మహాబుద్ధి

మంతుఁడగుహనుమంతుని వారికడకంపి వృత్తాంతమరయుము.ఒకవేళ వారు నీకు సాయపడినను సాయపడవచ్చును.

సుగ్రీ—మహాభాగ్యము.

జాంబ—నేనింక వాలికడకరుగకతప్పదు, నేను నీకడ కరుదెంచుట విననేని రవులకపోదు; సమస్తారణ్యముల నెరింగిన పితామహుఁడను గావున, నిన్నింతవఱకు కాపాడితిని ; పోయివచ్చెద.

సుగ్రీ—చిత్తము. దానునిపై ననుగ్రహము మార్రముంపుడు.

జాంబ—అట్లేకానిమ్ము. నీకు పరమేశ్వరుఁడు తోడగును! పోయివత్తును.

(నిష్క్రమించును.)

సుగ్రీ—ఆహా! ఈజాంబవంతుఁడు తిరిగి నాకింతమునజీవనాశా మృతముఁబోసి చనినాఁడుగదా? ఆఁ ఏమిచిత్రప్రపంచము.

గీ. చావుప్రతినిమేషము తను ఽ చ్ఛాయరీతి
వెంటనుండుటనెఱిగియు ఽ వేలయేండ్లు
బ్రిదుకుదునటంచు నరుఁడు వి ఽ భ్రాంతినంది
భువికిదివికెల్లపుడు ఽ మఁడివెట్టుచుండు.

[నిష్క్రమించును.]

ద్వితీయరంగము.

రామలక్ష్మణులు ప్రవేశము.

రాము—చిరంజీవ!

లక్ష్మ—మహాప్రభూ! వచ్చుచున్నాను.

రాము—మహాప్రభూ! అని పిలిచెదవెందులకు?
ప్రభురమాదేవిమున్నె తా ఽ పదలెనన్ను
తనుమహాలక్ష్మియైనట్టి ఽ ధర్మపత్ని

యిట్టులెడబాసె నింక నా ఽ కెట్టిప్రభుత
బ్రదికియుంటిని భువికి భా ఽ రంబుగాగ.

సరికాని లక్ష్మణా! మనము శూర్పనఖకు ముక్కు చెవులుగోసి యెన్ని నాళ్లయినది.

లక్ష్మ—పక్షి దినములు కావచ్చినది మహాప్రభూ.

రాము—ఆహా! ఒకరికిచేయునుపకారము సద్యోఫలితము నీయకున్నను అపకారముమాత్రమంతలో ఫలించునుసుమా? చిత్రము.

గీ. చెనఁటిశూర్పనఖకు ముక్కు ఽ చెవులుఁగోసి
నారమేకాని యాతండు ఽ నాదుగాత్రి
మఱ్ఱముగఁగోసికొనిచనె ఽ నకట! యొకరి
యపకృతి తనకు ద్విగుణమై ఽ యంటునయ్య!

లక్ష్మ—సోదరా ! నాల్గుదినములనుండియు మీరొకేవిధపుగు ధోరణిలో నున్నారు.జటాయువు రావణవృత్తాంతము వచించెనుగదా! ఇఁక కర్తవ్య మాలోచింపఁ దగదా?

రా—కర్తవ్యమా! ఓవెఱ్ఱివాఁడా! కర్తవ్యము మాట నటుంచుము. నాకుఁ దొలుత జానకి మఱపున కెట్లువచ్చునోయి?చూఁడు—సీతకొఱకై ప్రకృతియంతయు నెటులేడ్చుచున్నదో?

గీ. కలసియాటలాడిన మమ ఽ కారమునను
హరిణశాబములేడ్చు ఽ "నమ్మా?" యటంచు
క్రూరశార్దూలముఃఖ మృగ ఽ కోటిగూడ
దారిఁజూపెడు నదె నేత్ర ఽ వారిగురిసి
మాన్యుఁడగు ద్విజరాజభి ఽ మాన పటిమ
నసువులే మనకయి విడ ఽ నాడెనయ్య
ప్రకృతియంత నిశ్శ్వాసనం ఽ భవకటాక్ష

మిటుల మనయెడఁజూప మిఁకె హీఁకుమారి
యనుక్షణంబును నాస్మృతి కెయ్యందునిలువ
నామనమున కర్తవ్యంబు కె నాటు లెటులు?

లక్ష్మణా!—లక్ష్మణా!— ఏమిచిత్రము? సీతాస్మృతిచే నాకన్ను లదరుచున్నవి. గాత్రముకంపించుచున్నది. హా!సీతా!సీతా!సీతా! (కన్నులు మూయును.)

లక్ష్మ—మహాత్మా! శ్రీరామచంద్ర!

రా—పిలిచితివా?

లక్ష్మ—అటులేలకన్నులు మూసితిరి?

రా—ఏమి?

ల—మీకు బాధగనున్నదా?

రా—బాధ లేదు—కాని,—

ల—కాని యేమి స్వామీ!

రా—అటు చూఁడు! అదియేమి?

ల—ఏది?

రా—ఆనీలజీమూతముల మధ్యమున క్షణమున కొకసారి కనఁబడునది.

ల—విద్యుల్లత కాఁబోలును—

రా—.కాదు—అది-లక్ష్మణా!—విద్యుల్లత కాదు. అది జానకి—నాజానకి—తీసికొని వత్తము వచ్చెదవా!—కాదు—నేనే వెళ్లెదను—సీతా! సీతా! ! —రా—నాహృదయసామ్రాజ్యపట్టమహిషీ! రా—అయ్యో! —అదేమి?అదేమి? —హా! సీతా ! —సీతా! సీతా!క్షణకాలములోనెక్కడకుఁబోయితివి? వచ్చుచుంటిని. ఇదిగో—నీకొఱకేవచ్చుచుంటిని—(పరుగెత్తును.)

ల—(పట్టుకొని)స్వామీ! అక్కడ నేమిచూచెదరు. అది వట్టి మేఘమాల—

రా—మేఘమాల కాదోయి! లక్ష్మణా! దానిలోపల నున్న దానిమాట—

ల—లోపల నేమున్నది—జలము—

రా—దాని పైన?—

ల—ఆకాశమే—.

రా—ఆలాగా? సరే లక్ష్మణా! అది విఱిగి మనపైఁ బడదు గదా!

ల—పదార్థరహితమై నిరాధారమగు నాకాశముగదా! మనపై నెట్లుపడును?

రా—హా! హా! ఆకాశముగూడ మనవలె నిరాధారయా?

గీ. అంబరమ! నిరాధారుల మైనమనము,
నీవువిద్యుల్లతను, నేను నెలతసీతఁ
గోల్పడితిమింక నొకచోటఁ గూరుచుండి
యూరడించుకొందము మనమొకరినొకరు.

ల—మీయాత్మ వికలతనందినది!

రా—నేనాత్మసన్యాసినైతినిగాదా! నాకు వికలతయేమి? (స్మృతినభినయించి)ఆ! లక్ష్మణా! అన్నట్లు నాధనుస్సు—నాధనుస్సు.

ల—మహాత్మా! ఎందులకు ?

రా—కపటసన్యాసియై వచ్చిన యాకలుషాత్ముని శరీరమును రెండుతునుకలు చేయుటకు.

ల—వాఁడిప్పుడెక్కడనున్నాఁడు?

రా—లేఁడా? చూఁడుము. వానిని రప్పించెదను. మనోబలముచే రప్పించెదను. సీతా-సీతా-సీతా!

కన్నులుమూసిపరుండును.)

ల—(రాముని తొడపైనుంచుకొని) హా! హా! కాలవికృతి?

గీ. ఒనరఁబట్టాభిషేక ము । హూర్తమేమి
యాసమయమందె యారణ్య । వాసమేమి
వేడుకకుఁ దెచ్చియిమ్మన్న । లేడియేమి
ఘోరదనుజాధముండయి । మారుటేమి
కఠినభాషలనెఱుఁగని । కాంతయేమి
వంచనముసల్పి నన్ను దూ । షించుటేమి
హానిసేయఁగదగని స । న్యాసియేమి
భూసుతను దైత్యుఁడై కొని । పోవుటేమి
జ్ఞానచిద్రూపుఁడగు రామ । చంద్రుఁడేమి
యతివకై యిటులున్మాదుఁ । డగుటయేమి
క్షితిఁబ్రకృతినిత్యచిత్రవి । కృతులఁగాంచు
దాటలేదుగా విధిని వి । ధాతయైన.

(దూరమునఁ జూచి) ఆఁ! ఏదియో పెద్దకోఁతి యీవంకకు వచ్చుచున్నది. రావణునిమాయచే నెవ్వఁడైన రాక్షసుఁ డిట్లువచ్చుచుండఁడుగదా! అన్నగారు నిద్రించుచున్నారు—నిద్రాభంగముగాకుండ వీనిని నే వధింతు.

(బాణములు సవరించును.)

హను—(సన్యాసివేషముతోఁ బ్రవే॥) మహాత్మా! రక్షింపుము. రక్షింపుము. (పాదములఁబడును.)

ల—ఓవృద్ధమర్కటమా! రక్షింపుమనియరచితివిగాన, రక్షించితిని. నీవు చూచుటకు కడువేడుకగా నున్నావు. మచ్చికపడిన పెంపుడుకోఁతివిగాని అడవికోఁతివి గావు.

హను— సీ. ఎవరయా చక్కని । యవనీపతులుమీరు
లక్ష్మ— అర్కవంశజయో । ధ్యాపురంబు

హను —మీ పేరులేమయా? । యోపుణ్యజనులార!
లక్ష్మ— ఘనరాముఁడతఁడు ల । క్ష్మణుఁడ నేను
హను— ఏకార్యమునకిట్టు । లే తెంచితిరిమీరు
లక్ష్మ— పితృవాక్యమునకయి । వెడలివచ్చి
శ్రీరామునతియైన । సీతను దశకంఠుఁ
డపహరింపఁగ నుంటి । మయ్య యిచట
హను— గీ కటకటా! యెట్టికష్టంబు । గలిగె మీకు
లక్ష్మ— వింతయయ్యెను నీదు వృ । త్తాంతమేమి
హను— భానుపుత్రుఁడౌ సుగ్రీవు । బంటనేను
అనిలపుత్రుండ హనుమాను । డనెడువాఁడ.

రాము—(లేచి) లక్ష్మణా! ధనుస్సు ధనుస్సు.

లక్ష్మ—సోదరా! శాంతింపుఁడు. ఈతఁడు మనశత్రుఁడుగాడు. ఈవనమునందిరుగు నొక శాఖామృగము. ఇంతసేపటినుండియు వేడుకగా మాటలాడుచున్నాఁడు. సూర్యపుత్రుఁడగు సుగ్రీవునకుబంటఁట! అనిలపుత్రుఁడగు హనుమంతుఁడఁట.

రాము—కపివరా! సూర్యపుత్రుఁడు సుగ్రీవుఁ డిచ్చటకు నిన్నేలనంపెను?

హను—

గీ. అన్నచే హతరాష్ట్రుఁడై । యనుభయమున
ఋష్యమూకపర్వతమందు । దిరుగుచిపుడు
మిమ్మునిచటగాంచి రిపులుగా । భ్రమవహించి
వాస్తవంబారయఁగ నన్ను । బంపెనయ్య.

రాము—నేనును హతరాజ్యుఁడనే? ఆతఁడును హతరాజ్యుఁడే? లక్ష్మణా! మనమాతని నేల చూడఁగూడదు?

హను—(సంజ్ఞచేసి సుగ్రీవుని పిలుచును.)

సుగ్రీ—పాహిమాం పాహిమాం శ్రీరామచంద్రా (పాదముల బడును.)

రాము—లెమ్ము. సుగ్రీవా! లెమ్ము. దిక్కులేనిమాకీ మహారణ్యమున దిక్కులేని నిన్నొకదిక్కుగా విధిచూపెను. నీకు నేనుదిక్కు నాకు నీవు దిక్కు. నాకంఠమున జీవములున్నంతవఱకు నీకేభయమును లేదు. లెమ్ము.

సుగ్రీవు—రామచంద్రప్రభూ! నాసోదరుఁడగువాలి నారాజ్యమును, భార్యను నపహరించినవృత్తాంతమును ఋష్యమూకమున కరిగి చెప్పుకొందము రండు. మాకీ నడుమ నొకనగలమూట దొరకినది. అదియొకవేళ సీతామహాదేవిది కాఁగూడదా?

రాము—అట్లయిన ఋష్యమూకమునకే పోదము,

(అందరు నిష్క్రమించును.)

వాలి అంతఃపురము

ప్ర॥ వాలి—రుమ—

వాలి—ఒక్కసారి మాత్రమిమ్ము-ఒక్కసారి.

రుమ—రాజా! వలదు. నేను చెప్పినమాట వినుము.

వాలి—ఇఁక నొకమారుకన్న నెక్కువత్రాగను. నీచేతిలో పాత్ర నిటు తెమ్ము.

రుమ—ఇదివరకనేకమాట్లు త్రాగితివి. ఒడలెఱుంగకుండ మాటలాడుచుంటివి; చాలును. అతిపానమపాయకరము సుమా?

వాలి—దాహమధికముగా నున్నది. యీమారు కడుపునిండ త్రాగి యిఁక నెన్నడు త్రాగుడు జోలికిపోనని యొట్టుపెట్టుకొందును

రుమ—ఈసారి త్రాగుట మానివేయుదువుగద?

వాలి—ఆఁ నిశ్చయముగ.

రుమ—అట్టి మనోదార్ఢ్యము నీకుగలదా?

వాలి—సందేహమేమి;

రుమ—అంతమనోదార్ఢ్యముగలవాఁడ వీక్షణము నుండియే యీ త్రాగుడు మానివేయరాదా?

వాలి—ఈనిముసమునుండియునా? ఛీ! ఛీ! తిరిగి యామాట యేనా! ఇప్పుడు నాకమితదాహమగుచున్నదని చెప్పలేదా? ఇప్పుడు త్రాగియాయుత్తరక్షణమునుండిమానుదును.

రుమ—ఇప్పటినుండియు మానఁద్రఢిమలేనివాని కింకొకక్షణమునుండి మాత్రమెక్కడనుండివచ్చును?

వాలి—ఇప్పుడు నాకు దాహముగానున్నదని చెప్పలేదా?

రుమ—దాహమునకు వేరుపానీయములు లేవా?

వాలి—వేరు పానీయములు నాదాహముఁ దీర్పలేవు. మధురసమో నీయధరరసమో క్రోలనిమ్ము.

రుమ—(పాత్రమునటుంచి వేసి) రాజా! నీకిదితగదు. నాపతి జీవించియుండగనే నీవు నన్ను కోరతగదు.

వాలి—నీపతి జీవించి యున్ననేమి?రుమా! నేను నీకు తగనా? మారునివిరాళి సైపజాలనో బాలా! రతికేళికిరమ్ము.

(తార ప్రవేశము)

తార—ఓసీదుష్టురాలా! ఎవ్వతెవే నీవు? నాపతితో సరసములాడఁగడంగితివి?

రుమ—ఓసీనికృష్టురాలా!నీపతికొఱకు భ్రాంతిపడిఁతొత్తెవ్వతె? ఇన్నినాళ్లును నాపతితో కులికితివి చాలదా?

తార—పొగరు పట్టిన మాటలాడబోకు; తొలుతనానాథుని సరసనుండి లేచిపో;

వాలి—ప్రాణేశ్వరీ! తారా! నీచెల్లెలురుమతప్పేమియును లేదు. దానిని క్షమింపుము;

తార—అవును! నిన్ను నుక్షమింపవలసినదే. ఇద్దఱు నిచ్చట యథేచ్ఛముగా త్రాగి తందనములాడుచుండిరా? ఆహా ఎంతసాహసము! ఎంత తెంపరితనము! తారయేమయ్యె ననుకొంటివి? ఈతొత్తుకూతురే నీకేడుగడయని నమ్మితివా? పక్కలోని బానసతనమున కమరలేదని యేడ్చుచుంటివా? దాని పాదములపైఁ బడుచుంటివా?

రుమ—ఓసీగయ్యాళీ! నీయైశ్వర్యము చూచి నీమగనిరూపము చూచి వలచి నీకుసవతియగుట కెవ్వతెయు రాలేదు; నోరుకట్టిపెట్టుకొనుము

తార—సిగ్గుమాలినదానా! నీయేకాంతము నే చూడలేదటే! మధుపానపాత్రి దగ్గఱజేర్చి పట్టి నాభర్తను త్రాగించి యొడలు తెలియకుండనున్నప్పుడు పైబడవలయుననుకొంటివా!

వాలి—తారా! దీనితప్పులేదు. నేనే మితిలేక బుద్ధిగడ్డితిని—

తార—చాలునులే! నీబుద్ధి బుగ్గియైనట్లున్నది. అయినను ఇది బుద్ధిమంతురాలనినమ్మితివా?

రుమ—అబ్బ! ఎంత బుద్ధిమంతురాలు బయలుదేరినది? ఎంత మానవతి యవతరించినది! ఎంత పతివ్రత మూర్తీభవించినది! మగడు-యీమగడు-దుందుభిచేతకడతేరినాడను పంక లోకులకుఁజెప్పి నమ్మించి నామగనిసౌందర్యము జూచి భ్రమించి యాతని నగ్నిసాక్షిగ గట్టుకొనినదాననుంటివని యెయిన భయములేక లజ్జలేక, నన్నినాళ్లు నాకు సవతివైతివే! నీసవతి మత్సరము చట్టుబండలుగాను నామగనియందము యందమడుగనా?

తార—ఆఁ! మిట్టపడ్లు, బండమొగము పందిబలుపు, నీమగని యాకారమునకు మోహించియే యిన్నాళ్లు తలక్రిందులయితిని! ఛీ! అభిమానపడి చావక యింకను తగుదునని ప్రగల్భములను గొట్టుచుంటివా?

వాలి—మీకిదేమి యాగడము! తారారుమలారా! నామాట నుంతైన వినరుగా?

తార—భార్యను వదలి పరస్త్రీని మరిగినవానిమాట నెవ్వరు పాటింతురు?

రుమ—కల్లుత్రాగినకోతిమాటలు గణనీయములగునా?

వాలి—తారా! నీకు వందనము. రుమా! జోహారు. మీకలహములు మానివేయవలయును.

(జాంబవంతుఁడు ప్రవేశము)

జాంబ—ఓహో! బాబుగారు దక్షిణమూర్తులయినారే!

వాలి—ముద్దుగుమ్మలారా! తాతగారు జాంబవంతులు వచ్చిరి. మీకలహవిషయము తరువాత చూతము. లోపలకరుగుడు.

రుమ—(నిష్క్రమించును)

జాంబ—వానరరాజేంద్రా! నీతోడవిశేషాంశములు ప్రస్తావింపవలయును రమ్ము.

వాలి—భాగ్యము [నిష్క్రమింతురు]

తార—పగలాడియయిన యీరుమ నెటులైన పరాభవింపక తీరదు. ఇదేమో సుగుణసంపన్నయని నమ్మి నాథుఁడు దీనివలలోపడినాడు. అబ్బ! నేను దీనినిసహింపఁగలనా? ఇంతజేసినజగజంత నరకాలరాయుదును. కాని ఇందులకేమియుపాయము చేయవలయును. ఆఁ! తెలిసె-ఇది బహుచమత్కారమైనయుపాయము దీనివలన దీనిమనస్సు నాథునకు దెలియుటయే కాక నాచమత్కారమును వెల్లడియగును.

(నిష్క్రమించును)

(వాలి, జాంబ, ప్ర)

జాంబ—మహారాజా! మీరూరలేనిపోనిసంశయములు మన

స్సున నుంచుకొనవలదు. మీకేదోతమపైగొంచెమనుగ్రహముగలుగ వలయునని యిచ్చకములాడుచు రవంతసందుదొరికిన వారిపైవీరిపై నభూతకల్పనలను గావించి లేనిపోనియంతరకల్లోలములను గల్పించు వారిమాటలు మీరు పాటిగావించి రాజనీతి కేలభంగమును దెచ్చుకొందురు. తినినవాలుగుమెతుకులను జీర్ణముగుదారిలేక పనిపాటలు లేక బలసి తిరుగుపాపాత్ముల కిదియేవృత్తి.

వాలి—అట్లయిన ఆంజనేయులు దప్ప మరెవ్వరును సుగ్రీవుని దగ్గఱకేగుటలేదుగద !

జాంబ—లేదని నేను చెప్పిన మీరు విశ్వసింపవలయును. అది గాక మహాప్రభూ!

గీ. ఎల్లపుడు నేడుగడ పరమేశ్వరుండు
గాని ప్రాణులచే నేది గాదు సుమ్ము
ఇంతమాత్రమునకు భవత్స్వాంతమందు
కలతనందుట భావ్యము గాదు రాజ!

వాలి—అట్లయిన దైవముపై భారమువైచి రాజద్రోహులను శిక్షింపవలదందువా?

జాంబ—రాజా! నాఅభిప్రాయమదికాదు. ద్రోహియగువాడు తప్పకశిక్షింపవలయును. కానియిట్టిసందిగ్ధవిషయములలో మనముతొందరపడి ప్రతివానిమాటయు విశ్వసించినచో దొంగలు దొరలగుటయు దొరలు దొంగలగుటయు సంభవించును. పలువురుపలుకుమాటలను చెవిని వేసికొని దేనిని విశ్వసింపక రహస్యముగ రాజు ప్రయత్నించి నిజము తెలిసికొని నిదర్శనపూర్వకముగ ద్రోహులను భక్తులను తేల్చుకొనవలయును. అంతేకాని,ముందుగాచేయునార్భాటమువలన-నిర్దోషులగువారిమనస్సులు చెడును. ఆనిందయెందరినెత్తిని రుద్దుట రాజనీతికి లక్షణముకాదు- మంచివారు మనస్సులు చెడుటతోనరిపోక వారు ద్రోహులుగానయితము మారవచ్చును.

వాలి—అట్లయిన రహస్యముగా గుణవిమర్శనచేయుట యుక్తమనెదవా?

జాంబ—ఆహా! ముమ్మాటికి—

వాలి—సుగ్రీవపత్నియగురుమవిషయమేమని మీయభిప్రాయము.

జాంబ—అది నేను చెప్పలేను. నీవే రహస్యముగ దానిగుణమెఱుంగుము.

వాలి—అట్లేచేయుదును. మనమింక నరుగుదము రండు.

[నిష్క్రమింతురు]

(రుమప్రవేశము)

రుమ—నాథునివిడచి యెన్నినాళ్ళయినది. ఆయనదర్శనము నాటికి నేటికిని గానేలేదుగదా! హా-దైవమా-నిన్నేమందు? పరాక్రమమున నసమానుడై పౌరుషమున నద్వితీయుడైయుండ దగిన పురుషోత్తముని కొండలబట్టించి యతని భార్య కరణ్యరోదనమును గల్పించిన విధి యెంత బలవంతమయినది-యీవిరహము నెవ్వరితో చెప్పుకొందును. సురాపానమత్తుడై దినదినమును తన్ను వరింపుమని నన్ను బలవంతపెట్టుచున్నాడే యీవాలి- నేనేమి చేయుదును

గీ. రత్నపరిపూర్ణశోభావినూత్నమైన
కనకమందిరరాజంబు కమలముఖులు
వేనవేలుగదాసీలు ప్రియకరములె?
మగడు లేనట్టిమానినీరమణికి నెందు?

[తార సుగ్రీవవేషముతో ప్రవేశము]

తార—(తనలో)ఓహో! ఈసుగ్రీవవేషము నాకిపుడెంత చక్కగానమరినది ! ఇది రుమను మోసపుచ్చుట కెంతయు దగియున్నది. (దగ్గఱకువచ్చును)

రుమ—ఓహో! ఏమిది? ప్రాణేశ్వరుఁడు. ఎన్నినాళ్లకు దర్శనము! ఇదియేమి! ఇంతగా శుష్కించి పోయెను! అయ్యయ్యో! ఇది యేమన నేల! వేళపట్టున నన్నము లేక నీరు లేక యిట్లయియుండును! అకటా! పరిచారికను నేను జీవించియుండఁగనే నానాథునికిట్టి దుర్గతి సంఘటిల్లెనుగా?

తార—ప్రాణనాయకీ! చిరకాలమునకు వచ్చితిననియైనా నాతో మాటలాడవు ?

కం. పొలఁతీ యమృతోత్పాదక
సలలిత వాక్యముల బలుకన్ జాలవిదేమీ
కలికీ యలుకా చిలుకల
కొలికీ! మరుకేళి శిక్షన్ గూర్పుము వేగన్.

రుమ—(తనలో) ఇన్నినాళ్ళు జ్ఞప్తికి రాని పత్ని నేడు జ్ఞప్తికి వచ్చెను గాబోలును. పాపము. నాథా! జీవితేశ్వరి జీవించి యున్నదో లేదో కనుంగొనుటకు తీరికలేకున్నను మీకవసరము వచ్చినప్పుడెంత తీయగామాటలాడుచున్నారు. పాపము! పోండు. మీకనుగ్రహము గలుగు కాంతలదగ్గఱికే పోండు. ఇన్నినాళ్ళుగడచిన నీకిఁ గొన్నినాళ్ళు గడువకపోవు?

తార—(తనలో) అబ్బ! మగఁడనియే భ్రమపడి ప్రణయకోపములు చూపింప సాగితివే వగలాడీ! నీమొగము చూడుట ముందున్నదిలే! ప్రాణేశ్వరీ! నాబంగారుబొమ్మా! నాకాంతామణీ! నాపై నీకలుకేటికి రమ్ము. నాకు నీ కౌఁగిలిమ్ము.

[వాలి ప్రవేశము]

వాలి—ఆఁ! ఎంతసాహసము? ఎంతమోసము? ఎందరెందరు కావలి గాచుచుండిన నీపాపాత్ముఁడంతఃపురమునకు వచ్చె నేమిచిత్రము! చాటుననుండియే యీచిత్రమును చూచెదను.

రుమ—నాథా! గృహమును సతినివదలి గుట్టలు బట్టితిరిగదా? కానిండు. ఇట్లెన్నినాళ్ళు తిరుగవలయునో అన్నినాళ్ళు తిరిగియే గృహమునకు రండు. అప్పుడే మీతో సుఖించెదను.

తార—కలికీ! నీకు నాపైనింతలో నలుక వొడమినదా? నన్నిట్లు నీవు చులకనగామాటలాడిన చురుకు చురుకని నాయెద మరుఁడు కరుకుటమ్ముల బిరబిర జార విడచుచున్నవాఁడు. మరుసమరమ్మునకు రమ్మనకుండుట భావ్యమా కొమ్మా!

వాలి—ఆఁ! ఆఁ! శ్రుతిమించి రాగమునఁ బడుచున్నదే! ఇందులకు రుమ యేమనునో!

రుమ—నాథా! విరహబాధయిప్పుడు గదా నీకు దెలసెను! నేను సయితమిట్లు వ్యథనందినది సుంతైన గురుతింపవైతివిగదా?

తార—సతీ! నన్ను క్షమింపుము.

[ఇద్దరు కలియఁబోవుదురు]

వాలి—ఛీ! దుష్కర్మా! సుగ్రీవా! చోరునివలె నంతఃపురము చేరినదే చాలక ఆనాతిని ముట్టుచుంటివా? దూరముగా నుండుము.

రుమ—వానరరాజా! నీతమ్ముని క్షమింపుము.

వాలి—ఛీ! పాంసులా! నీకేమితక్కువ జేసితినని తిరిగి యీచండాలునిపై భ్రాంతి పడితివి! వీఁడు నీకేమి నెత్తిమీఁదివాఁడా?

రుమ—నెత్తిమీఁదివాఁడగునో కాదో! నానాథుఁడును, నేనును చిరకాలమునకు గలసికొంటిమి ఈనాడు నాకీతఁడవతారపురుషుఁడయ్యెను.

తార—(తనలో) ఆఁ! నిజము చెప్పితివి. ఈనాడు నీకీతఁడవతారపురుషుఁడే యయ్యెను.

వాలి—ఓరీ కపటశీలా! సుగ్రీవా! సంహరించుటకు నేనురాలేనని కుక్కవలె ఋష్యమూకముం జేరి తలదాచుకొంటివే! ఇప్పుడు నీవే హాయింట వంటయింటికుందేటి చందమునఁ జిక్కితివేమిరా?

తార—ఛీ? పేలకుము. నామగతనముచూపఁదలఁచిన నీవాఁగ కలవా? నేనుభయపడి ఋష్యమూకమునకు బోయితినా?

వాలి—మగతనమని రెట్టింపనేల? ఆడుదానవా యేమి?

తార—(తనలో) ఆఁ! గుర్తించెనా యేమి?

రుమ—రాజేంద్రా! ఆడుదియే యనుకొనియైన క్షమింపుము.

వాలి—ఛీ! ఛీ! మీయిద్దరి నింక క్షమింతునా?

(తారతో మల్లయుద్ధము చేయును)

[తారమీస మూడి పోవును]

తార—(దుస్తులు తీసివేసి) ఆఁ! ఆఁ! నాథా! సుగ్రీవునిమీఁద కోపము సుదతిపై చూపకుము. రుమా! పతిమీఁది మోహమున సవతిపై బడకుము?

వాలి—అన్నా! సుగ్రీవుఁడనియే భ్రమపడితిని గదా?

తార---ఒక్క సుగ్రీవుఁడని మాత్రమే భ్రమపడితిరా? సుగ్రీవునిపై భ్రాంతిగలయీవగలాడిపై నిరంతరము భ్రాంతి పడితిరా!

రుమ—ఇది నన్నెంతమోసము చేసినది ?

తార—రుమాదేవిగారా ? సుగ్రీవరాజేంద్రుల వెనుకటి భార్య గారా. వాలిరాజేంద్రుల యిప్పటి ముద్దుల—మురిపెముల భార్య గారా ? ఏదీ. ఇందాఁకటి సరస మిప్పు డేదువండి! ఏదీ. "నాథా. విరహబాధ యిప్పుడు గదా తెలసెను." ఆఁ! ఏమి పోతరమే నీకు? తినునది మగనిసొమ్ము! పాడునది మిండలపాట! విరహముచేత చచ్చుచుంటివా? నాథా! యిప్పటికైన భ్రమ వదలినదా? ఇంకను గన్నులగట్టుచునే యున్నదా ?

వాలి—తారా! వాస్తవము. ఇంతజేసినను, సుగ్రీవుని పైననే, మమతగలదీని సిగ దరుగవలయును.

(జాంబవంతుడు ప్రవే)

జాంబ—ఆఁ! ఆఁ! రాజేంద్రా! ఏమిపని యది ?

వాలి—తాతా! వచ్చితిరా ?

జాంబ—వెఱ్ఱివాఁడా! ఆరుమకు పతిభక్తియుండుట తప్పేమి? కులాచారమగునేని, సుగ్రీవుఁడు మృతుఁడైన పిదప దీనినేలుకొనుము. ఇప్పుడు తొందరపడకుము.

వాలి—ముద్దుగుమ్మలారా! ఇఁకలోని కరుగుఁడు.

తార—
రుమ— } (మెటికలు విరుచుకొనుచు నిష్క్రమించును.)

జాంబ—రాజేంద్రా! ఈదినమున, ఋష్యమూకమున జరిగిన కొన్నివిశేషములు గలవు నీకెఱించెదను రమ్ము.

వా—చిత్తము.

(నిష్క్రమించును)



శ్రీ

సుగ్రీవపట్టాభిషేకము

పంచమాంకము.

ప్రథమరంగము.

రాము—లక్ష్మ—సుగ్రీ—ఆంజ—వ్రీ.

లక్ష్మ—సోదరా! సందేహము లేదు. ఈసుగ్రీవుఁడొసంగిన యాభరణములును, చేలాంచలమును, వధూనికవనుటకు సంశయము లేదు. కాని,

గీ. చూడఁజూడ నిప్పుడు సుగ్రీవు వదనంబు
సంశయమున దోఁగు సరణిదోఁచె
కానుపింపదయ్యె కారణమింతైన
సరసిఁజూడఁ డెంద మందునాకు॥

రాము—అట్టిసంశయమున కాస్పదమెక్కడ? అగ్నిసన్నిధానమున వాలిని సంహరించి, వానరరాజ్యము నిచ్చెదనని నేను సుగ్రీవునకును, వర్షాకాలము గడచినతోడనే మైథిలిని వెదకుదునని సుగ్రీవుఁడు నాకును, నొసంగిన వాగ్దత్తమును మమ్ములను బంధువులకన్న నధికముగ బంధింపవే! సుగ్రీవా? నీమనస్సున నేదియో సందియము లేదా?

సుగ్రీ—మహాప్రభూ! క్షమింపవలయును.

రాము—ఏల, అట్టిసంశయము గలచోట తీర్పుకొననే వలయు. ఏలనన?

గీ. సంశయములేక దినదినే చ్ఛాప్రవర్ధ
మానమైత్రికి సాటి యీ మహిని లేదు
మదినిసంశయ సహితమౌ మైత్రికన్న
తలపరాని విరోధ మీ ధరణి లేదు.

సుగ్రీ—నాయన్న వాలిశౌర్యము లోకవిదితమైనది. నేనింతవఱకు వీక్షించినవీరులందు వాలినిమీరినవీరునిఁ గాంచినది లేదు. ఆతనిని_

రాము—సుగ్రీవా! చెప్పుము చెప్పుము. సంశయింపనక్కరలేదు.

సుగ్రీ—

గీ. అనఘ! దూరదేశాగతు లగుటచేత
నెఱుఁగకడిగెద నన్నుక్షమింపవలయు
నిట్టి వాలినిప్రూ వధియింపఁదగిన
చేవగలవారలని పరీక్షింపఁదలతు॥

లక్ష్మ—సుగ్రీవా! ఆహాహా! ఎంతగొప్పసంశయముఁ బూనితివి! మర్కటజన్ముఁడవగు నీకంతకన్న దొడ్డబుద్ధి నీశ్వరుఁడు ప్రసాదింపఁ జాలకపోయెను. పాపము! కురులుముడికందని ప్రాయమున సుబాహునివధించి మారీచుని సాగరంబున బారద్రోలి తాటకిని ఖండించి యహల్యాశాపంబు బాపి, సకలరాజన్యసమక్షంబున హరునివిల్లు విరచి, మైథిలింబరిణయమాడి, పరశురాముని భంగపరచి, తండ్రిమాటనిలుప సత్యవాక్యపరిపాలనార్థ మరణ్యభూములకేతెంచి కబంధ విరాధ కాకాసురఖరదూషణాది రాక్షసుల ననేకుల నామావశేషముచేసిన, సుప్రతాపవర్తిని, అశేషవిశ్రాంత ధవళకీర్తిని, శ్రీరామమూర్తిని శౌర్యహీనుఁడనిసంశయించుచుంటివా! ఆహాహా! మర్కటచాపల్యము పోనిచ్చుకొనవైతివిగదా సుగ్రీవా?

రాము—తమ్ముఁడా ! పూజ్యుఁడగు సుగ్రీవు నట్లు దూషింపఁదగునా ! ఎంతమాటాడితివి ! ప్రాణభీతిగలవాని కట్టిసంశయముండుట తప్పందువా ? తప్పక పరీక్షించుకొననిమ్ము. ఆతని మనస్సునకు తోఁచిన పరీక్షను చేసికొననిమ్ము ! సుగ్రీవా!!

రాము—

గీ. సంశయమునొంద బనిలేదు । జలధియెల్ల
బీల్చి యాపోశనంబు గా । వింపవలెను ?
యిప్పుడమి, నెల్ల గిరగిర । ద్రిప్పవలెను?
దెలుపు గావింతు మిక నాత్మ । గలఁతదొలఁగ.

సుగ్రీ—మహాప్రభూ ! చిరకాలమునుండియు నిచ్చట నేడు మద్దిచెట్లొకదాని కొకటి సూటిగాలేక వంకరటింకరగా నున్నవి! వానినేడింటి నొక్క బాణంబున గూల్చినను, సరియే ఏదానవు! నికతంబున మాయన్నకును నాకును విరోధముగలిగెనో, యాదుందుభి కళేబరమిందే కలదు. దానిని మింటి కెగమీటినను సరియే. తమరు నాయన్నను చంపగలవారని నమ్మెదను.

రాము—ఒక్కపనియేల ? రెండుపనులును గావింతును !

(సప్తసాలములం గూల్చి దుందుభికళేబర మెగమీటును)

సుగ్రీ—ఆహా ! రామచంద్రుని శౌర్యము ! మహాత్మా ! ఎఱుగక నిన్ను బరీక్షించితి.

లక్ష్మ—సుగ్రీవా ! స్తుతింపులకేమి ! మీకు మాపై నిట్టి సంశయముగల్గిన మాకు మీపైనట్టి సంశయమే యేల కలుగఁగూడదు ! సీతాన్వేషణ మొనరింపఁదగినశౌర్యము మీకడగలదని నిదర్శనము మాకుఁగలవా ?

రాము—తమ్ముఁడా ! యిప్పుడేల ?

సుగ్రీ—రామసౌమిత్రులారా ! ఎంతటికార్యమునైన మా ఆంజనేయుఁడే కావింపఁగలఁడు. ఆంజనేయా!నీవిశ్వరూపప్రదర్శనముచే నీశక్తి రామచంద్రమూర్తికి గనఁబర్పుము.

హను—భాగ్యము—(విశ్వరూపము చూపును.

ద్వితీయరంగము.

వాలి—తార—అంగ—ప్ర॥

వాలి—ప్రాణేశ్వరీ ! తారా! నీభీతి కేవలభ్రాంతిమూలకమైనది ! ఎదుట నిలువఁబడి ముఖాముఖి నెదుర్కొని నన్ను నిర్జింపఁగల శూరుఁడీపదునాలుగులోకంబుల నెందును లేఁడు.

తారా—నాథా! క్రిందటిరేయి నాకు గల్గిన దుస్స్వప్నమును, నేడు తటస్థించిన చర్యలును జూడ, నాహృదయము విషాదభారముచే తల్లడిల్లుచున్నది.

వాలి—ఆహా ! వనితలెంత ప్రకృతిభీరువులు ! కలలకు కల్లలకు నులికిపడుచు మగవారికిఁగూడ భ్రాంతిఁ గొలుపు చుందురుగదా! అంగదా! నీవు నయితము మీయమ్మవలె భయపడుటలేదు గదా ?

అంగ—జనకా ! భయము శత్రువులకుఁ గాదుగాని, చక్రికి నేనే కాదు మీరును భయపడక తప్పదు.

వాలి—నాయనా ! అంగదా ! చక్రియెవ్వరు ?

అంగ—జనకా! నామనవివినుఁడు! చక్రియేరాముఁడని వింటిని.

వాలి—[ముద్దిడుకొని] నాయనా ! నీకప్పుడే చక్రియందలి పరిజ్ఞానమును వైష్ణవభక్తియుఁ గలిగినవా ?

[జాంబవంతుఁడు ప్ర॥]

జాంబ—మహాప్రభూ ! మీసోదరుఁడగు సుగ్రీవుఁడు రణమునకుఁ బిలుచుచున్నాఁడు.

వాలి—ఆ—ఆ—ఏమి ? దుర్మార్గుఁ డప్పుడే రణమునకు పిలుచుచున్నాఁడా? నాచేత నిప్పుడే కాదా,ప్రహారణము లంది పోయినాఁడు. కానిమ్ము. తారాంగదులారా ! మీరంతఃపురమున కరుగుఁడు! నేను సుగ్రీవుని మదమడంచి వచ్చెదను.

తార— }
అంగ— } నిష్క్రమించును]

వాలి—జాంబవంతా! ఏడియా పాపి సుగ్రీవుఁడేడి?

సుగ్రీ—(ప్ర) సోదరుని నిర్భాగ్యునిఁ జేసిన నీవా పాపివి, నేనా?—ఓ సోదరా! రాజ్యాపహరణమహానీతిశాలీ! వాలీ!—

సీ. నీతియించుక లేని కోఁతుల మూఁకపైఁ
బరిపాలనప్రజ్ఞఁ బరపినట్లు
దుర్బలుండైనయా దుందుభితోఁ బోరి
పొలియించి ఘనుఁడ నం చలరినట్లు
పాపంబులం గ్రుంగి, రోయఁజాలని దశ
గ్రీవునిఁ ద్రుటిలోన గెలిచినట్లు
తపమునందున్న మతంగు బాధించి, యం
చితతపోభంగంబుఁ జేసినట్లు
సూర్యనందనుఁడను మహా శూరవరుఁడ
రామచంద్రకరస్థ వీ రాధివీర
శాతబాణసంరతుణా సమవిభాసు
నన్ను సుగ్రీవు గెలువ, పైనున్న పనియె?

వాలి—ఆలిపోయి యిల్లుపోయి వైభవముపోయి రాజ్యము పోయి ఆకులుదినుచు, నడవులఁబట్టి నిలువనీడ లేక ఋష్యమూకంబుఁ జేరినను, నీకు తెగనీల్గువదలనందుల కాశ్చర్యముగ నున్నది. చింతచచ్చినను, పులుసుచావ లేదుగా! ఐననుదాని కేమి లే! దానిని సమితము శీఘ్రముగ నణగించెద.

ఉ. రాముఁడు గీముఁడున్ రిపువిరాముఁడు, భీముఁడు వచ్చెఁగాక, సా
రామలబాణకోటుల విరామవిహీనతనేయుఁగాక ఘో
రామరవైరి లోకముల రాచితి, నేచితి, కాచితేలపో
రా, మతిహీన! వాలియొక రాజున కోడునె? కోడిగంబుగన్!

సుగ్రీ—కోఁతివానికి కోడిగ మేమిక్రొత్త?—అన్నా! అధర్మము చేసిన నిన్ను పరాత్పరుఁడు క్షమింపఁడు. భగవంతుఁడని మునిగ

ణంబెల్ల వేనోళ్ల వినుతించు శ్రీరామచంద్రపరబ్రహ్మమును రాముఁడు, గీముఁడని, నిందాగర్భముగ మాటలాడితివి. నాయాలిని తస్కరించి, న్యాయముగా నాకు రాఁదగిన అర్ధరాజ్యమును సున్నజుట్టి అడవులఁ బట్టించితివి. తారాసుతు లిరువంకలఁ జేరి రామునితో వైరము వలదని మొరపెట్టుకొనిన వినక వారి హితోపదేశములను పెడచెవినిం బెట్టితివి!—ప్రపంచమున, నాకోటిమహావీరుఁడు లేఁడని నాయెదుట నిలచి పోరఁగల ధైర్యశాలి లేడని లోకధిక్కారమొనరించి, మహైశ్వర్యగర్వభూయిష్ఠుఁడవైతివి. పాపములచేఁ గ్రుంగిపోయి, దుర్బలుఁడైన రావణునిఁ బట్టి సముద్రమున ముంచితినని మాటిమాటికిఁ బ్రేలాపము లాడుచుంటివి! అన్నా! ఇంతేనా నీపరితాపము?—ఎంతకాలమిట్లు బంధువిరోధాగ్ని నట్టింట రవుల్కొలుపుకొందువు? ఎంతకాలమిట్లు సోదర శాపాగ్నికీలామాలికల కాకలధాకల కోర్వఁగలవు?—పోనిమ్ము. ఇఁక నెంతకాలము శ్రీరామతీవ్రశరకాండప్రచండతను దప్పించుకొని నీబానిసలలో మెప్పొందఁగలవు?—మహావైభవమునకును, సత్కీర్తికిని నాలవాలమగు కిష్కింధాపురము నీవలనఁగదా దుర్యశమునకు నెలవైనది!

వాలి—ఛీ! దుర్మతీ! నావలన కిష్కింధకు దుర్యశమేమిరా?

సుగ్రీ—అన్నా! ఆగ్రహింపకుము. నీవలన దుర్యశమే లేదా! రాజనీతిపారంగతుఁడవే!—కోతివైనను, దేవేంద్రనందనుఁడవుగాని, సామాన్యుఁడవుగావే! సమస్తశాస్త్రముల నభ్యస్తముఁ జేసితివి! ఎందైన, ఏశాస్త్రములందైన, ఏచరిత్రలందైన, నన్నదమ్ములు రాజ్యముకొఱకు తగవులాడి బాగుపడినట్లు చదివితివే?—కాక, వింటివే?—అయ్యయ్యో! అంతఃకలహములవలన నేకదా? రాజ్యములకు నాశనము!—అంతఃకలహముల కారణమున నెన్ని రాజ్యములు నాశనములైనవి! ఎందఱు రాజ్యాధిపతులు గతించిరి! ఎన్ని పురములు వల్లకాళ్లయినవి! అన్నా! ఇంద్రనందనా! వాలీ!

సీ. తలకొఱవంక దారులు దీసినడచుటే
వృద్ధినాశన హేతువయ్యా!
చెలికాండ్రవోలె గోత్రులు దీయుకుటిలుఁడే
భూపాలురకు వేరు పురుగులయ్యా
మనలోన మనకు దారుణకలహంబులే,
నశియించుటకు కారణంబులయ్యా
పైనుండి పదిరాళ్లు వైచి నవ్వెడువార
లనువుగా భూపాలు రగుదురయ్యా!
దారుణకుటుంబకలహమెంతటి విలయము,
సంఘటిలఁ జేయునో చింత సలుపుమయ్యా
ఖలులమాటలు విని ముందు గతి నరయక
కులమునకు నపకారంబు సలుపకయ్యా!

వాలి—ఓహోహో! సుగ్రీవా! ఏమిధర్మోపదేశము చేసితివి! ఎంతటి న్యాయమార్గము నుపదేశించితివి? నాఁడు దుందుభితో నేను రణమాచరించుచుండ, పర్వతబిలంబునకు మహాశిల నవరోధముగా నుంచి, నేను చచ్చిన నరే యని తలంచి, నారాజ్యముతో పాటు వదిన యని జంకక, నాభార్య నేలుకొన్నపు డీధర్మశాస్త్రము లేమయ్యె నురా దుర్మతీ!—

సుగ్రీ—అన్నా! నిన్ను మోసగించి, నేను గృహమునకు రాలేదే! నీవు మృతినందితివని తలంచి, మన కులాచారప్రకారముగ తారను వివాహమాడితిని.

వాలి—మంచిది; సుగ్రీవా! నీవు నన్నును మోసగింపఁదలంపలేదు. నేను నిన్నును మోసగింపఁదలంపలేదు. నేను జీవించియుండఁగా నీవెట్లు నేను చచ్చితినని తలంచితివో, అట్లే నీవు జీవించియుం

డఁగా నీవు చచ్చితివని తలంచి నేను నీసతినిఁ గట్టుకొంటిని; ఇందు దోషమేమి?—

సుగ్రీ—ఆహాహా! మంచినీతిఁ జెప్పితివి! ఇట్టిదుర్బుద్ధి గలిగిన నిన్నిఁక భగవంతుఁడు క్షమియింపఁడు. నాచేతిముష్టిప్రహారముల నంది గెలువుము. నావలనఁ గానిచో రామమూర్తి రాఁగలఁడు.

వాలి—నీరామమూర్తియు, నీవును, నాశౌర్యాగ్నికింధనమాత్రములుగా తులువా!

సుగ్రీ—

—♦ పంచచామరము. ♦—

కలహములాడకు కారులు ప్రేలకు గడగడలాడఁగ నిన్నిపుడే
నిలువునఁ జీరెద; నినుహతమార్చెద, నిశ్చలవీరబలోద్ధతిచే
పలుమరు బింకము లాడెద వేటికి భండనమందున బారెదవో
నిలచెదొ కాంచెద; నీదుబలంబు, ననిందితవీరవిహారములన్

వాలి—

—♦ పంచచామరము. ♦—

సురగరుడోరగ శూరులగుండెలుచూర్ణముజేసిన వాలినిరా
కరము, నరాంతక కాండము నెల్ల వికంపిత దేహులఁ జేసితిరా
బిరబిర సంగరమంచును నీవిటుబీరములాడఁగఁ గాదు సుమా

లక్ష్మ—ఈసారి సుగ్రీవుని కంఠమునం దీపుష్పమాలిక నాన వాలుగ నుంతము.

హను—సుగ్రీవరాజేంద్రా! సుగ్రీవరాజేంద్రా! శ్రీరామ సౌమిత్రులు వచ్చినారు. లెమ్ము; లెమ్ము.

సుగ్రీ—హా! రామచంద్రప్రభూ! శరీరము వాలిదెబ్బలచే చూర్ణమైనది; వాలితో పోరాడునప్పు డాపాపిని మీరు హతమార్తు రనుకొంటిని; మోసపోయితిని. ప్రహారములు దుర్భరములుగ నున్నవి. రాఘవా! శరణాగతుఁడను.

రామ—సుగ్రీవరాజా! వగవకుము.

గీ. ఏకరూపులరైన మీ యిరువురందు,
భేదమేర్పరుపఁగ లేక వికలినైతి
కలితపుష్పమాలికను నీ కంఠసీమ
నుంచెదను; పిల్వు మతని మ రొక్కమారు.

సుగ్రీ—భాగ్యము; తమ రాచెట్టుచాటుననే యుండవలయును.

రాము
లక్ష్మ } (ప్రస్థా)

స్వభుజప్రతాప సంస్తవ మొనరించుచు
నడచి పడ్డట్టి మహాభిమాని
అనుజాతరాజ్యాపహారణపత్కార్యమే
తారకంబనుకొన్న ధన్యమూర్తి
యగు మహాబుద్ధిమంతుఁ డత్యంతబలుఁడు
సోదరుఁడు నాకు; మీకు భూమీధవుండు
వాలియను పేరుగల్గు సౌభాగ్యమూర్తి
యెచ్చటనున్నవాఁ డెచట! వాఁ డెచట చెప్పుఁడి!

వాలి—ఓరి మొండిబండా! నాదర్శనమున కింత యార్భాటము కావలెనా? యుద్ధమునకే గదా! తిరిగి గట్టిగ తన్నులు తిందువుగాని—ఓహో! ఏమిది? ఈసారి పెండ్లికొడుకువలె సుమమాల ధరించి వచ్చితివి! అట్లయిన ముక్తికాంతను పెండ్లాడుదువుగాని రమ్ము.

సుగ్రీ—ముక్తికాంత నేల?—విజయలక్ష్మినే పెండ్లాడెదనురా.

(ఇద్దఱు యుద్ధము చేయుచుండగా రాముఁడు వాలిని గొట్టును. వాలి పడిపోవును)

సుగ్రీ
హను
లక్ష్మ } జయ్! శ్రీరామచంద్రమూర్తికి జయ్

(కోలాహలము చేయుదురు.)

సుగ్రీ—రామచంద్రప్రభూ! నమస్కారము.

గీ. అఖిలజగముల గెల్చె నా యన్న వాలి
యతని నొక బాణమున గెల్చి నట్టి శౌర్య
ధనుఁడగు మహాత్ముఁడవు నీవు ధారుణీశ!
లోకనాథుఁడవయ్యు సుశ్లోకమూర్తి!

రాము—తాళుము తాళుము. వాలి యేమో పలుకుచున్న వాఁడు-వినుమ్ము.

వాలి---హా! హా! రామా-రామా-ఇంతకపటమా?-ఇంత మోసమా?-లజ్జ-లజ్జ-సిగ్గు-సిగ్గు-చెట్టుచాటుననుండియా? నాయెదుటకు రాలేక-మారాడలేక-లోకాతీతప్రతాపవర్తినగు నన్ను గెలువలేక చెట్టుచాటుననుండి కొట్టితివా! ఛీ-సిగ్గు సిగ్గు (కన్నులుమూయును)

లక్ష్మ---సోదరా! వాలి యిట్లు పలుకుచున్నాఁడేమి?

రామ---(స్వగ) అహా! ఎంతప్రమాద మైనది?

గీ. శౌర్యమున నొక్క కోతినిఁ । జంపలేక
దొంగతనమున వధియించు । దోషమునకుఁ
బాలుపడెరాముఁడనియింక । భావిజనులు
పలుకఁజూతురుగాఁ బోలు । కలుషమంచు.

(తార, అంగదుఁడు శోకించుచు ప్ర॥)

తార---హా! రామా! ఇదియేమి? నీవుధర్మమూర్తి వనిచెప్పుదురే! ఈ హేయకార్య మాచరించితి వేమి? కోతిని చంపి భక్షింపమనసయ్యెనా? రాజులకు వేట సహజమందువేని నీకు కోతి మాంస ముపయుక్తము గాదే! అహా! భార్యను బాసి భ్రాంతుఁడవైతివా! ఛీ-ఛీ! ఎక్కడనో మహారణ్యముల నున్న మారాజ్యమున దగవులు దీర్పనయోధ్యనుండి నీవు వచ్చితివి కాఁబోలును! న్యాయాన్యాయవిచారణము సలుప నీకు రాజ్యాధికారమైన లేదే? నీకీ స్వాతంత్ర్య మెటులబ్బెను? పోనిమ్ము. శరణాగతుఁడైనసుగ్రీవుం బరిరక్షింప శూరకర్మంబాచరించితి వనుకొందమన్నను వీలులేనిభంగి నీచతరంబుగ నెదుటకు రాలేక చెట్టుచాటునుండి చంపితివే ఈయన్యాయం బూరకే పోవునా? ఏజన్మంబునఁ గాని నాపతియే నిన్నేకిరాతరూపంబుననో చంపకుండునా? హా! ప్రాణేశ్వరా! నన్ను విడిచిపోవుచుంటివా! వలదు వలదని చెవినిల్లుగట్టుకొనిబోధించినను వినకపోయితివి. ఇఁక నీదుఃఖము నా కెన్నినాళ్లకు వాయును? (దుఃఖించుచున్నది)

వాలి---(తెలివిగల్గి) రామా! ఇఁక నాప్రాణములు పోవుచున్నవి! నాకడుపులోనున్న నాలుగుమాటలును నీచెవిని వేసి చచ్చెదను. రావణునివధియించి సీతను చేకొనుటకై-సైన్యసహాయము చేయుదునని వాగ్దానము చేయుటచేతగదా, యీసుగ్రీవునిపక్షమునఁ జేరి నన్ను వధించితివి! ఈవెఱ్ఱినివదలి, నాపక్షమునఁ జేరియుందువేని-రావణుని నాతోకతోఁ గట్టి తెచ్చి నీపాదములదరిఁ జేర్పకుందునే? నీభార్యను నాభుజముపై నెక్కించుకొనిరాకుందునే? ఎంతవెఱ్ఱిపని చేసితివి! ఈయసమర్థుఁడు సుగ్రీవుఁడా నీసతిని వెదకియిచ్చుట!-కానిమ్ము నీవు భగవంతుఁడవని ప్రతీతిగలదు. నీతోడ మనసారయుద్ధము చేయక-దొంగచావు చచ్చితి ననువిచారముదక్క నీవలనఁ గూలుట నాకానందకరముగనే యున్నది. ఐనను నా కక్షయస్వర్గలోకప్రాప్తిగలుగ వరమిమ్ము. నాప్రాణములు పోవుచున్నవి.

రామ---బాహుబలశాలీ! వాలీ! పుణ్యాత్ముఁడవగునీకు స్వర్గసుఖము గలుగును.

వాలి---ధన్యాత్ముఁడ. ధన్యాత్ముఁడ. సుగ్రీవా! కిష్కింధ నేలుకొనుము. నాకంఠమున దేవేంద్రదత్తమగు వైజయంతిమాల గలదు నాప్రాణములు పోయినపిదప నిది శక్తిహీనమగును. దీనినిప్పుడే గైకొనుము. ఇది రిపుజనదుస్సాధ్యమైనశౌర్యము నొసఁగఁగలదు. తారాంగదులారా! మీమాటలువినక చెడితిని. మీకింకఁ జెప్పవలసినదేమియును లేదు శ్రీరామమూర్తియాజ్ఞప్రకారముగ మెలఁగుఁడు. రామచంద్రప్రభూ! మరియొకమాట. నీకు వనవాసదీక్షగావున పురప్రవేశము చేయఁజాలవు. నాకన్నులయెదుటనే నీవు సుగ్రీవునకు రాజ్యప్రదానము చేయుము; తరువాత సౌమిత్రి యథావిధిగ కిష్కింధలో పట్టాభిషేకోత్సవము జరుపును.

రామ---అట్లే చేయుదును.

లక్ష్మ—(స్వగ) అబ్బా! ఏమి వాలిగడుసుఁదనము? రామమూర్తి తన్నుఁజంపినట్లే సుగ్రీవునిఁ జంపి రాజ్యము నపహరించునని తనకన్నులయెదుటనే పట్టాభిషేకము చేయుమనుచున్నాఁడు.

రాము—(వైజయంతీకిరీటములచే సుగ్రీవు నలంకరించి స్వస్తి వాచనములు చదువును)

(తెర వ్రాలును)

చతుర్థ దృశ్యము—కిష్కింధ.

(పట్టాభిషేకమందిరము)

(సుగ్రీవుఁడు పట్టాభిషిక్తుఁడై సమస్తపరివారముతో)

లక్ష్మ—సుగ్రీవరాజా! శుభముహూర్తమునఁబట్టాభిషిక్తుఁడవైతివి; నీకింకేమి కావలయును.

సుగ్రీ—మహాప్రభూ! తమదయచేత నష్టరాజ్యప్రాప్తి గలిగెను. ఐనను నిట్లగుఁగాక !

ఆ॥ అన్నదమ్ములకును నెన్నో శ్రేయస్సౌఖ్యంబు
గలుగ కుండుఁ గాత! కపట వృత్తి
పరుని భార్యఁ గొన్న పాపాత్ముఁ డైశ్వర్య
హీనుఁడై మృతిని వహించుఁ గాక!

లక్ష్మ—తథాస్తు

(అందఱు మంగళము పాడుదురు)

సంపూర్ణము.

Acc. No.

3

— వైద్యగ్రంథములు —	
నాడీనక్షత్రమాల	0- 4
డీవరిజ్ఞానము	0-6
సుఖవ్యాధిచికిత్సాచంద్రిక	0-12
— హ రి క థ లు —	
శ్రీ॥ నా॥ మార్కండేయచరిత్ర	0-12
హరిశ్చంద్రోపాఖ్యానం	0-12
రుక్మిణీకల్యాణము	0-12
జానకీశపథము	1- 0
అంబరీషోపాఖ్యానం	0- 8
భీష్మచరిత్ర	0- 8
గజేంద్రమోక్షం	0- 8
సూర్యనారాయణశతకం	0- 4
సారంగధరనాటకం	1- 0
ప్రియంవదాచరిత్ర బి॥ బా॥	0- 6
హరిశ్చంద్రోపాఖ్యానం ,	0- 6
సీతాకల్యాణము	0- 8
శ్రీకృష్ణరాయబారం	0-10
కబీరుదాసుచరిత్ర బా నా	1- 0
శ్రీరామజననం తో వెం	0-8
జానకీపరిణయం డిటో	0- 8
అహల్యాశాపవిమోచనం	0- 8
మణిమాల శ॥ అ॥	0-12
తారాచంద్రీయం కా॥ వీ॥	0-12
రసపుత్రవిజయం ఇ॥ య॥	1- 0
రాణాప్రతాపసింగ్ డిటో	0 12

—ఆంధ్రనాటకములు—	
శారదావిజయం కో॥ న	0-12
సామ్రాజ్యోదయం దో॥ సీ॥	0-10
ముక్తావళి శ్రీం॥ భ॥	0-12
మాళవిక ము॥ చం॥	0-12
సత్యాబాయి జ॥ ల॥	0-12
భీమప్రతిజ్ఞ క॥ కో॥	0-12
కబీర్ దాసీయము శ॥ రా॥	0-12
సారంగధర వి॥ సు॥	0-12
కుశలవ డిటో	0-12
శ్రీనివాసకళ్యాణము దో॥ సీ	0-2
ప్రతిజ్ఞాయాదవము అ॥ సు॥	0-18
విచిత్రచిత్రమాల అ॥ సో॥	0-12
నవరత్న చింతామణి డిటో	1-0
సంపూర్ణోత్తరరామాయణం	1-4
చతురచంద్రహాస దో॥ సీ॥	0-8
తులసీదాస్ కో॥ స॥	1-0
భక్తకబీర్ డిటో	1-0
లంకాదహనము వ॥ య॥	1-0
రామరావణసంగ్రామం	1-0
సురాజుద్దౌలా జ॥ ల॥	0-8
ప్రభాకర డిటో	0-8
సారంగధర ఆ॥ నా॥	1-0
జయంతజయపాలం ॥ దో॥ సీ॥	0-8
మైరావణవధ కో॥ హ॥	0-12
తారాబాయి	0-12

దొరకు స్థలము:—జనరల్ బుక్కుడిపో,
బెజవాడ, కృష్ణజిల్లా

సంగీత కృష్ణలీల

వెల 1—0—0 మాత్రమే.

[గ్రంథకర్త: నరసన్నకుంబ శింగరాచార్యులుగారు]

ఇందు శ్రీకృష్ణుని లీలలు పరమాద్భుతములు. ఇందు కంసుని యొక్క దుండగములు, గోపకుల యొక్క భక్తియు, పూతనాసంహారము, గోవర్ధనోద్ధరణము, కాళీయమర్దనము, గొల్లవాండ్రయొక్క వస్వైరన సంభాషణము, రాధాకృష్ణులశృంగారసంభాషణము రసాస్వదముగా వ్రాయబడియున్నది. ఇందు చక్కని సాంగ్సు కేతవరపు రామకృష్ణ శాస్త్రిగారిచే రచియింపబడి యున్నవి. కొలదిప్రతులు మాత్రమే ముద్రించినారము. త్వరపడనిచో ప్రతులు దొరకవు.

సంగీత గులోబకావళి

నవరసములొల్కు ముద్దులమూటగట్టు నాటకరాజము. చక్కని పార్సీ కర్ణాటక మట్లుతో రచియింపబడినది. ఈనాటక మంతయు శృంగారరసమే. ఎచ్చటచదివిచూచిన ఆనందమే! వెల 1-0-

సంగీత లంకాదహనము

రామలక్ష్మణులు సీతను వెదకుట, హనుమత్సుగ్రీవులు చెలిమి చేయుట, వాలిసంహారము, హనుమంతుడు సముద్రముదాటి లంక తెంచుట, లంకిణినిచంపుట, సీతనుగాంచుట, హనుమద్రావణులసంభాషణ, లంకాదహనము, చక్కనికీర్తనలతో విరాజిల్లుచున్నది. వెల 0-10.

కందుల గోవిందం—బుక్కుసెల్లర్ బెజవాడ కృష్ణాజిల్లా.

1750

1750

END OF TITLE